


## మహిళలను అప్పుల పాల్జేసిన ఘనత తెలుగుదేశం ప్రభుత్వానిదే



**కావలి, జనవరి 24 ప్రభాతవార్త** తెలుగుదేశ ప్రభుత్వ పాలనలో మహిళలను అప్పుల పాల్జేసిన ఘనత ఆనాటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకే దక్కిందని రాజ్యసభ సభ్యులు, కావలి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బీద మస్తాన్‌రావు ఎద్దేవ చేశారు. కావలి ఎంపిడివో కార్యాలయ ఆవరణలో కావలి పట్టణ, మండల వైఎస్ఆర్ ఆసరా 4వ విడత చెక్కుల పంపిణీ కార్యక్రమం బుధవారం జరిగింది. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు డాక్టర్ బీద మస్తాన్‌రావు, కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డిలు ముఖ్యఅతిధులుగా పాల్గొన్నారు. ఆసరా సంబరాల కేక్‌ను కట్ చేశారు. కావలి పట్టణానికి చెందిన 1153 సంఘాలకు 8.70 కోట్ల రూపాయలు, కావలి మండలానికి 1128 సంఘాలకు గాను 8.96 కోట్ల రూపాయల చెక్కుల్ని అందజేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో డాక్టర్ బీద మస్తాన్‌రావు మాట్లాడారు. గత టిడిపి పాలనలో మహిళలను అప్పుల పాల్జేశారన్నారు. వడ్డీతో సహా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి మహిళల ఖాతాలలో జమ చేయించడం జరిగిందన్నారు. దేశ చరిత్రలో సామాజిక న్యాయాన్ని అన్ని రంగాలలో పాటిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అని కొనియాడారు. ఇచ్చిన మాట ప్రకారం సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. కులమతాలకు, పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరికి బ్యాంక్ ఖాతాలలో 56 నెలల్లో 2 లక్షల 54 వేల కోట్ల రూపాయలను జమ చేసి అందరి ప్రశంసలందుకున్నారన్నారు. ఇది ప్రపంచంలో ఎక్కడా లేదన్నారు. తాను 5 సంవత్సరాల పాటు రాజ్యసభ సభ్యులుగా వుంటానని రానున్న ఎన్నికలలో ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డిని మళ్లీ ఎమ్మెల్యేగా గెలిపించి హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా చూద్దామన్నారు. కావలి నియోజకవర్గాన్ని అన్ని విధాల ఇద్దరం కలిసి అభివృద్ధి చేస్తామన్నారు. తండ్రికి మించిన తనయుడుగా జగన్మోహన్‌రెడ్డి పేరు తెచ్చుకున్నారన్నారు. నెల్లూరు ఎంపిగా ప్రభాకర్‌రెడ్డిని, కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డిని గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ మాట ఇస్తే మడమ తిప్పని వ్యక్తిగా జగన్మోహన్‌రెడ్డి నిరూపించుకున్నారన్నారు. గత తెలుగుదేశ ప్రభుత్వ పాలనలో నారా చంద్రబాబునాయుడు ఏ విధంగా మోసం చేశారో తెలుసుకుని ఆయనను ఓడించి ఇంటికి పంపారన్నారు. మహిళలకు ఆసరాగా నాలుగు విడతలలో 25,551 కోట్ల రూపాయలు మహిళల ఖాతాలలో జమ చేయడం దేశ చరిత్రలోనే చెప్పుకోదగ్గ విశేషమన్నారు. కొవిడ్ సమయంలో ప్రతిపక్ష నాయకులు హైదరాబాద్‌లో తలదాచుకున్నారని విమర్శించారు. రాష్ట్ర ప్రజలందరికి అండగా వున్న వ్యక్తి జగనన్న మాత్రమేనన్నారు. ఎన్నికలు సమీపిస్తుండగా ప్రతిపక్ష నాయకులు ఎలా మోసం చేయాలో అన్న ప్రయత్నాలలో వున్నారన్నారు. రానున్న ఎన్నికలలో ఎమ్మెల్యేగా తనను, ఎంపిగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని గెలిపించి సియం జగనన్నకు కానుకగా ఇవ్వాలన్నారు. రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్‌రావు సహాయ సహకారాలతో కావలి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో పరుగులు తీయిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి. వారికి ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి, రాజ్యసభ సభులు బీద మస్తాన్‌రావులు మెమోంటోలు అందజేశారు. సియం జగన్మోహన్‌రెడ్డికి కృతజ్ఞతగా మహిళల చేత పాలాభిషేకం చేయించారు. ఈ కార్యక్రమంలో వైసిపి కావలి నియోజకవర్గ పరిశీలకులు కుప్పం ప్రసాద్, మెప్మా పిడి రవీంద్ర, ఆర్డీవో శీనానాయక్, మున్సిపల్ కమిషనర్ శ్రావణ్‌కుమార్, ఎయంసి చైర్మన్ సన్నిబోయిన ప్రసాద్, ఎంపిపి కొండమ్మ, జెడ్పీటీసీ జంపాని రాఘవులు, వైసిపి నేతలు పందిటి కామరాజు, గంధం ప్రసన్నాంజనేయులు, నల్లూరి వెంకట రమేష్, కనమర్లపూడి వెంకట నారాయణ, దామిశెట్టి సుధీర్‌నాయుడు, మాజీ మున్సిపల్ చైర్మన్ నగళ్ళ శ్రీనివాస కిరణ్, వైసిపి పట్టణ అధ్యక్షులు కేతిరెడ్డి శివకుమార్‌రెడ్డి, కార్యకర్తలు, పొదుపు మహిళలు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించండి



**వింజమూరు, జనవరి 24, ప్రభాతవార్త :** కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించడం కోసమే ప్రధానమంత్రి నరేంద్రమోడి వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమాన్ని చేపట్టారనీ అరుణాచల్ ప్రదేశ్ బీజెపి రాజ్యసభ సభ్యులు నాభం రేబియా అన్నారు. బుధవారం స్థానిక మండల కేంద్రంలోని ఉదయగిరి నియోజకవర్గ ఇంచార్జ్ రంగారావునివాసంలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ఎపి ప్రభుత్వం రాష్ట్రంలో ప్రజలకు అందజేసే రేషన్‌బియ్యాన్ని తాము అందజేస్తున్నట్లు చెప్పడం తగదని ,ఆ బియ్యం కేంద్ర ప్రభుత్వం దారిద్ర్యరేఖ దిగువన కలిగిన కుటుంబాలకు అందజేస్తుందన్నారు. ప్రధాని నరేంద్ర మోది ప్రభుత్వం అందిస్తున్న ఎన్నో సంక్షేమ పథకాలను రాష్ట్ర ప్రభుత్వం తమ పేరు పెట్టుకోని తామే అందిస్తున్నట్లు ప్రగల్భాలాలు పలుకుతు ప్రజలను తప్పు దోవపట్టిస్తున్నారనీ విమర్శించారు. అలాగే ఆర్టికల్ 370 సాధ్యం కాదని ప్రతి పక్షాలు విమర్శించాయనీ కానీ జమ్మూ కాశ్మీర్‌లో ఆర్టికల్ 370 ను అమలు చేసిన బీజెపి ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. గతంలో ఎంతో మంది ప్రధానులు పాలన సాగించినప్పటికి అయోధ్య లో రామ మందిరం నిర్మించలేకపోయారనీ..కానీ నరేంద్రమోడి నాయకత్వంలో అది సాధ్యమైందన్నారు. ప్రజలకు ప్రధానమంత్రి ఆవాస్ యోజన క్రింద ఎన్నో ఇళ్ళను ఇచ్చారనీ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వాలు ప్రధాని పై అక్కసుతోనే కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించడం లేదని విమర్శించారు. ఆర్థికంగా బలమైన దేశాలలో భారతదేశాన్ని సైతం నరేంద్రమోడి నాయకత్వంలో ప్రపంచంలో మూడవస్థానంలో నిలిచిందని కొనియాడారు. ప్రతి దేశం ఇండియా వైపు చూస్తున్నారనీ అన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా భారతదేశం ప్రధాని నరేంద్రమోడి నాయకత్వంలో నిలిచిందని కొనియాడారు. ఈ కార్యక్రమములో బీజెపి రాష్ట్ర కార్యవర్గసభ్యులు భరత్‌కుమార్, జిల్లా అధ్యక్షులు వంశీధర్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి బుజ్జిరెడ్డిఉపాధ్యక్షులు నారాయణరెడ్డి, ఉదయగిరి నియోజకవర్గ ఇన్‌చార్జ్ రంగారావు, ఎంపిటిసి కుట్టిబోయన మాధవ్, కిసాన్‌మోర్చ రాష్ట్ర అధ్యక్షులు కంచర్ల మురళిధర్‌నాయుడు, నేతలు కాకు విజయలక్ష్మి, చంద్రమౌళి, విజయ్, డేగా మధు, గుణ్ణం ప్రసాద్‌రెడ్డి, చల్లా హనుమారెడ్డి ,ముడుముల రమేష్ రెడ్డి, అన్నపురెడ్డి మురళిరెడ్డి, మేకపాటి మాల్యాద్రినాయుడు, మల్లికార్జుననాయుడు, మద్దూరి నాగేశ్వరరావు, శివారెడ్డి, మెంటా రమేష్, ఆవుల రోశయ్య, వెంకటస్వామి నాయుడు, రమణయ్య, హరిగోపాల్‌రెడ్డి, సుబ్బారెడ్డి, నారాయణ, వెంకటరెడ్డి, మాలకొండయ్యనాయుడు, ప్రభాకర్, సివిసి సత్యం, వెంకటాద్రి పాల్గొన్నారు.

## శాస్త్రోక్తంగా కమిషనర్ ఛాంబర్ ప్రారంభం



**నెల్లూరు కార్పొరేషన్, జనవరి24, ప్రభాతవార్త** నెల్లూరు నగరపాలక సంస్థ కార్యాలయంలోని కమిషనర్ ఛాంబర్ పూర్తిస్థాయిలో అధునీకరించి బుధవారం ఉదయం శాస్త్రోక్తంగా ప్రారంభించారు. ఈ ప్రారంభ కార్యక్రమంలో గౌరవ కమిషనర్ వికాస్ మర్మత్, ఐఏఎస్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. నగరపాలక సంస్థ అన్ని విభాగాల ఉన్నతాధికారులతో వివిధ సమీక్షలు నిర్వహించేందుకు అవసరమైన అన్ని సౌకర్యాలను కమిషనర్ విభాగంలో ఆధునీకరించారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## జనసేన-తెలుగుదేశం ఉమ్మడిఅభ్యర్థుల గెలుపే లక్ష్యం



**నెల్లూరు, జనవరి24 ప్రభాతవార్త-విద్య** రానున్న ఎన్నికల్లో ఇరుపార్టీలకు చెందిన ఉమ్మడి అభ్యర్థుల గెలుపేలక్ష్యంగా పనిచేయ్యాలని జనసేన-తెలుగుదేశం పార్టీ నాయకులు పేర్కొన్నారు. బుధవారం నగరంలోని స్థానిక జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ ముఖ్యనేతలు జనసేన పార్టీ జిల్లా అధ్యక్షుడు మనుక్రాంత్‌చెన్నారెడ్డితో సమావేశం నిర వ్యహించారు. ఈ సందర్భగా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయుకలు, మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, జిల్లా అధ్యక్షులు అబ్దుల్ అజీజ్‌లు మాట్లాడుతు రాష్ట్రంలో వైకాపా ప్రభుత్వ ఏకపక్ష దోరణితో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. నిత్యావసరాల ధరలు ఆకాశానంటుతున్నాయని, పెట్రో, డీజిల్, గ్యాస్ ధరలను చూసి సామాన్యులు లబోదిమోమని విలపిస్తున్నారన్నారు. వీటిని అరికట్టాల్సిన ప్రభుత్వం ప్రజలపై మరో భారాన్ని కరెంటు రూపంలో వేసి వందల కోట్ల రూపాయాలను వసూళ్లు చేయటం దారుణమన్నారు. ప్రభుత్వపైం ప్రజలు తీవ్ర వ్యతిరేఖతతో ఉన్నారన్నారు. సీట్ల సర్దుబాటు, పోటీ చేసేఅంశం తదితర వాటిని తమ ఇరుపార్టీల అధినేతలు, పవన్‌కళ్యాణ్, నారా చంద్రబాబులు చూసుకుంటారని, ఎన్నికల్లో ఏపార్టీ అభ్యర్థులు పోటీ చేసినా పరస్మర సహాయ సహకారాలు అందించుకుని గెలుపుకై పోరాడాలన్నారు. అనంతరం జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు మనుక్రాంత్‌చెన్నారెడ్డి మాట్లాడుతు తమ అధినేత నిర్ణయాన్ని శిరసావహిస్తామని పేర్కొన్నారు. పవన్ ఆశయస్థానకోసం ఉమ్మడి అభ్యర్థుల గెలుపుకై శక్తి వంచన లేకుండా పటుపడతామన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి నియంత పాలనలో రాష్ట్రబివృద్ధి తిరోగమనంలో ఉందని, దేశంలో రాజధాని లేని రాష్ట్రంగా ఆంధ్రా మిగలడానికి ముఖ్యమంత్రి జగన్ అసమర్థ పాలనే కారణమన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి ప్రజలను చైనత్య వంతులను చేసేందుకు గడపగడప కార్యక్రమాన్ని చేపట్టామని స్పష్టంచేశారు. అనంతరం పలు రాజకీయ అంశాలపై ఇరు పార్టీల నాయకులు సమీక్షించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నగర అధ్యక్షులు దుగి ్గశెట్టి సుజయ్‌బాబు, తెలుగుదేశం నాయకులు బీదా రవిచంద్ర, కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి, రాజా నాయుడు, నన్నేసాహెబ్, తదితరులు పాల్గొన్నారు.

## నేడు 14వ జాతీయ ఓటర్ల దినోత్సవం

**నెల్లూరుఅర్బన్, జనవరి24, ప్రభాతవార్త** జాతీయ ఓటర్ల దినోత్సవం జిల్లాలో ఘనంగా నిర్వహించాలని కలెక్టర్ హరినారాయణన్ ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం 14వ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా10గంటలకు నెల్లూరు గాంధీబొమ్మ సెంటర్ నుండి ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని, కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో జాతీయ ఓటర్ల దినోత్సవం కార్యక్రమం జరుగుతుందన్నారు. నూతన ఓటర్లకు ఎపిక్ కార్డు అందజేయాలని, పోస్టల్ బ్యాలెట్, ఈవీఎం, వివిపాట్లు, ఓటర్‌హెల్ప్‌లైన్, పోలీస్‌స్టేషన్లో కల్పించే సౌకర్యాలు తదితర అంశాల గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఇప్పటికే ఆదేశాలు జారీచేశామన్నారు. ఓటు హక్కు కలిగిన ప్రతిఒక్కరూ విధిగా తమ ఓటు హక్కు వినియోగించుకునే విధంగా ఓటర్లను చైతన్య పరచాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చామన్నారు.

# రోడ్డు భద్రత చర్యలు సకాలంలో చేపట్టాలి



**నెల్లూరు అర్బన్, జనవరి24, ప్రభాతవార్త** బుధవారం కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో రోడ్డు భ్రదత కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. తొలుత రోడ్డు ప్రమాదాల నివారణకు చేపడుతున్న కార్యక్రమాలను టిడిసి చందర్ వివరించారు. దేశంలో జరుగుతున్న రోడ్డు ప్రమాదాల్లో 50శాతం పైగా యువత మృత్యువాత పడుతుందని, రోడ్డు ప్రమాదాలు నివారించేందుకు తమశాఖ ఆధ్వర్యంలో అన్ని కళాశాలలు, హైస్కూల్లలో అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నగరంలోని అన్ని ప్రధాన కూడళ్లను క్షుణ్ణంగా పరిశీలించి సిగ్నల్స్ ఏర్పాటు, హైమాస్టలైట్లను అమర్చేలా చర్యలు చేపట్టాలన్నారు. జాతీయ రహదారి విస్తరణ పనులు జరుగుతున్నందున ప్రమాదాలు జరగకుండా సైన్‌బోర్డులు, డేంజర్ గుర్తులు, డైవర్షన్ బోర్డులు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని నేషనల్ హైవే అధికారులను ఆదేశించారు. జాతీయ రహదారిలో నిత్యం ప్రమాదాలు జరుగుతున్న బుజబుజనెల్లూరు, మనబోలు సమీపంలో బద్వేల్ క్రాస్‌రోడ్డు వద్ద ప్రమాదాల నివారణ లైట్లు బ్లికింగ్ చేయడం, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయడం వంటి చర్యలు చేపట్టలన్నారు. నగరంలోని ట్రాఫిక్ పోలీసులకు జాకెట్లు, గ్లౌసులు, ఎయిర్ ప్యూరిఫైయర్లను అందించాలని మున్సిపల్ అధికారులకు ఆదేశించారు. రోడ్డు ప్రమాదాలు జరిగిన వెంటనే గోల్డ్‌అవర్‌లో బాధితుడికి సహాయసహకారాలు అందించి కాపాడిన వారికి ప్రోత్సాహకంగా గుడ్ సమారిటరన్ అవార్డు కింద 5వేల నగదు బహుమతి, సరిఫికెట్లను అందజేయాలని, దీనిపై విస్తృతంగా ప్రచారం చేయాలని అధికారులకు సూచించారు. కమీటీ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను తప్పకుండా అమలు చేయాలని అధికారులకు ఆదేశించారు.

**రోడ్డుపైకి పశువులు రాకుండా చర్యలు చేపట్టాలి: ఎస్పీ తిరుమలేశ్వర్‌రెడ్డి**

ఎస్పీ తిరమలేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ పొదలకూరు-రాపూరు, పొదలకూరు-నెల్లూరు, మర్రిపాడు-ఆత్మకూరు రహదారిపై సమీప గ్రామాల ప్రజల తమ పశువులను వదులుతున్నారని, దీంతో వాహనాలకు పశువులు రాత్రి సమయాల్లో కనిపించకుండా ఉండడం, అడ్డుగారావడంతో ప్రమాదాలు జరుగుతున్నాయని ఎస్పీ చెప్పారు. పలుమార్లు అవగాహన కల్పించినప్పటికీ రోడ్డుపైకి పశువులను వదులుతున్నారని చెప్పారు. పశువుల నుండి ప్రమాదాలు జరగకుండా పశువులకు పూసే రాత్రి సమయాల్లో మెరిసే రేడియం పేయింటింగ్‌లు వేయాలని సూచించారు. ఈ దిశగా పంచాతీ అధికారులు చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ సారి ప్రమాదాలు జరిగితే ఎన్‌హెచ్ అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో డిటిసి చందర్, నేషనల్ హైవేస్ పిడి దేవేష్‌గోయాల్, ట్రాఫిక్ డిఎస్పీ సుబాహాన్, ఎన్‌హెచ్ ఆర్ అండ్‌బి డిఇఇ అనిల్‌కుమార్‌రెడ్డి, ఆర్డీవో సుధాకర్‌రెడ్డి, డిఎంహెచ్‌ఓ ఖాధర్‌వలీ, డీఈవో గంగాభవాని, డిప్యూటీ సిటీప్లానింగ్ ఆఫీసర్ దేవికుమారి, మున్సిపల్ ఎస్‌ఈ సంపత్‌కుమార్, ఆర్‌అండ్‌బి ఎస్‌ఈ గంగాధర్, ప్రజారవాణా అధికారి శేషయ్య, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు మురళీమోహన్, బాలమురళీకృష్ణ, రాంబాబు, వైవి పూర్ణచంద్రరావు, స్వప్నిల్‌రెడ్డి పాల్గొన్నారు.

# సాంకేతిక అంశాలపై మరింత అవగాహన అవసరం



**కోవూరు జనవరి 24 ప్రభాతవార్త :** గ్రామ సచివాలయాల్లో ఇంజనీరింగ్ అసిస్టెంట్లుగా పనిచేస్తున్న ప్రతి ఉద్యోగి సాంకేతిక అంశాలపై మరింత అవగాహన చేసుకోవాల్సిన అవసరం ఉందని పంచాయతీరాజ్ చీఫ్ ఇంజనీరు కృష్ణారెడ్డి అన్నారు. కోవూరులోని మండల పరిషత్ సమావేశ మందిరంలో బుధవారం నెల్లూరు పంచాయతీ రాజ్ డివిజన్‌కు సంబంధించిన ఆత్మకూరు , పొదలకూరు, నెల్లూరు , కోవూరు సంబంధించి డీఈలు, ఏఈలు గ్రామ సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీరాజ్ శాఖ ద్వారా చేపట్టే ప్రతి నిర్మాణం ప్రభుత్వం నిర్దేశించిన నియమ నిబంధనలకు లోబడి సాగాలన్నారు. ముఖ్యంగా పనికి సంబంధించిన డ్రాయింగ్‌లను నిశితంగా పరిశీలించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ముఖ్యంగా భవన నిర్మాణానికి సంబంధించి బేస్‌మెంట్‌లో పలు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా కాలమ్స్ ఏర్పాటులో కూడా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. చేపట్టే పనుల్లో నిర్దేశించిన నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరిగా ఉండాలన్నారు. సచివాలయంలో పనిచేస్తున్న ఇంజనీరింగ్ అసిస్టెంట్లు వారి వృత్తికి సంబంధించిన కీలక అంశాలపై పూర్తిస్థాయిలో అవగాహన చేసుకోవాలన్నారు. తెలియని విషయాలను సంబంధిత పంచాయతీరాజ్ ఏఈలను అడిగి తెలుసుకోవాలన్నారు. విధి నిర్వహణలో అంకితభావం తప్పనిసరి అన్నార .చేపట్టవలసిన పనులలో ఎం బుక్ ప్రదానం ,పనికి తప్పకుండా పరిపాలన మంజూరు అవసరం, చేపట్టిన పనులకు సంబందించి రికార్డింగ్ చేసే విషయంలో పారదర్శకంగా చేయాలి ఈ సందర్భంగా ఆయన ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు పలు కీలక అంశలపై అవగాహన కల్పించారు.. ఈఈ సుబ్బరాజు ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు పలు సాంకేతిక అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ డీఈలు గౌతమ్, చంద్రశేఖర్, శ్రీనివాసులు, మోహన్‌రావు, ఏడుకొండలు, ఆత్మకూరు, పొదలకూరు , నెల్లూరు, కోవూరు డివిజన్లకు సంబంధించిన ఏఈలు ఉన్నారు.

# కంటైనర్ టర్మినల్ తరలిస్తే ఊరుకోం



**ముత్తుకూరు, జనవరి24, ప్రభాతవార్త** ఆదాని కృష్ణపట్నం పోర్టులో కంటైనర్ టర్మినల్ తరలిస్తే 10వేల కుటుంబాలు వీధిన పడే అవకాశం ఉందని ఎంప్లాయిస్ యూనియన్ బుధవారం మండలంలోని గోపాలపురం వద్ద విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కంటైనర్ టర్మినల్‌ను ఆదాని కృష్ణపట్నం నుండి చెన్నైకి రతలించేందుకు సన్నాహాలు చేశామని దీంతో ప్రత్యక్షంగా, పరోక్షంగా వేలమంది జీవనోపాధి కోల్పోయి రోడ్డున పడే అవకాశం ఉందన్నారు. ఈ కంటైనర్ టర్మినల్ మూసివేస్తే ఒక్క బొగ్గు తప్ప పోర్టులో ఏమి ఉండవన్నారు. అసలు ఈ ఉద్దేశం ఆదాని కృష్ణపట్నం పోర్టుకు ఏ విధంగా వచ్చిందన్నారు. 2008లో కృష్ణపట్నం పోర్టు కార్యకలాపాలు ప్రారంభించిందని, 2021వ సంవత్సరంలో కంటైనర్ టర్మినల్ కార్యక్రమాలను ప్రారంభించి 2011-2014వరకు కంటైనర్ టర్మినల్ ఎగుమతులు, దిగుమతులను ట్రాన్స్ షిప్మెంట్‌తో సంవత్సరానికి 2లక్షల కంటైనర్లు నిర్వహించిందని 2014-2019వరకు కంటైనర్ టర్మినల్ తన కార్యకలాపాలను పెంచిందన్నారు. ఇలా చేయడం వల్ల 6లక్షల కంటైనర్లు వైజాగ్‌కు ఎగుమతి, దిగుమతిచేసి వైజాగ్‌కు రవాణా చేసిందన్నారు. ఈ కంటైనర్ టర్మినల్ ఓడరేవు నుండి తరలిపోకుండా ఈ ప్రాంత అభివృద్ధిని దృష్టిలో ప్రభుత్వం దృష్టిలో ఉంచుకోవాలన్నారు. ఒకవేళ తరలిస్తే ప్రజా ఉద్యమం చేపడతామని ఎంప్లాయిస్ నాయకులు హెచ్చరించారు. కృష్ణపట్నం కస్టమ్స్ అనదపు కమిషనర్‌కు వినతిపత్రం కూడా అందిస్తామని వారు అన్నారు. అర్థాంతరంగా ఈ కంటైనర్లు తరలిస్తే మా భార్య, బిడ్డలతో వీధిన పడే అవకాశాలు ఉన్నాయన్నారు. ఇప్పటికైనా యాజమాన్యం వెంటనే స్పందించి కంటైనర్ టర్మినల్ సాగిపోకుండా చర్యలు తీసుకుని ఈ 10వేల మంది ఉద్యోగుల జీవితాలు రోడ్డున పడకుండా చూడాలన్నారు.

# బహిరంగ సభ వేదికను పరిశీలించిన టీడీపీ నేతలు



**నెల్లూరు జనవరి 24, ప్రభాతవార్త-వైద్యం** తెలుగుదేశం పార్టీ చేపట్టిన రా కదలి రా బహిరంగ సభ నగరంలోని శ్రీ వేణుగోపాలస్వామి కళాశాల క్రీడా ప్రాంగణంలో ఈనెల 28న ఉదయం 10గంటలకు నిర్వహించునున్న ప్రాంగణాన్ని తెలుగుదేశం పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, మాజీమంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర, రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి జన్ని రమణయ్య, దొడ్డపనేని రాజానాయుడు, శ్రీకుర్తి రవీంద్రబాబుయాదవ్, వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డి, తాళ్ళపాక అనూరాధ, బొమ్మి సురేంద్ర, పమిడి రవీంద్రకుమార్‌చౌదరి, మాలేపాటి సుబ్బానాయుడు జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా సోమిరెడ్డి, బీద రవిచంద్ర, అబ్దుల్‌అజీజ్‌లు మాట్లాడుతూ 28న ఉదయం 10గంటలకు జరగనున్న రా కదలి రా సభ ప్రారంభమవుతుందని, ఇప్పటివరకు జరిగిన చంద్రబాబు సభలు ఒక ప్రభంజనంలా జరిగాయన్నారు. చంద్రబాబు సభలకు ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొంటున్నారని, వైసీపీ వారి సభలకు వాలంటీర్లను, సచివాలయ సిబ్బందిని, పొదుపు మహిళలను తీసుకురాలేదని, ఆఖరికి పింఛనుదారులకు కూడా సభలకు వస్తేనే పింఛన్లు ఇస్తామని బెదిరిస్తున్నారన్నారు. రాబోవు రోజుల్లో చంద్రబాబు పవన్‌కళ్యాణ్‌లు కలిసి బహిరంగ సభలు నిర్వహిస్తారని, అవి ఇంకా అద్భుతంగా ఉండబోతున్నాయని వారు తెలిపారు. మొదట కోవూరులో సభ నిర్వహించదలచామని, అనువైన స్థలం లేకపోవడంతో నగరంలోని వేణుగోపాలస్వామి క్రీడా ప్రాంగణానికి మార్చామన్నారు. బాబు సభకు స్థలాలు ఇచ్చేవారిని వైసీపీ నేతలు భయభ్రాంతులకు గురిచేసి స్థలాలు ఇవ్వకుండా అడ్డుకుని నీచరాజకీయాలకు ఒడిగడుతున్నారని విమర్శించారు. సభని టీడీపీ కార్యకర్తలకోసం ఏర్పాటు చేసిందికాదని, ప్రజలకోసం ఏర్పాటుచేసిందని, ప్రజలంతా ఈ సభలో మమేకమై విజయవంతం చేయాలని కోరారు.

# అంగన్‌వాడీ కేంద్రాలన్నీ యధావిధిగా పనిచేయాలి



**నెల్లూరు టౌన్, జనవరి 24 ప్రభాతవార్త** జిల్లాలోని 12 ప్రాజెక్టుల పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రాలన్ని యధావిధిగా పనిచేయాలని ఐసీడీఎస్ జిల్లా ప్రాజెక్టు డైరక్టర్ బి.హేన సుజన్ స్పష్టం చేశారు. బుధవారం జిల్లా కేంద్రమైన నెల్లూరులోని ప్రాజెక్టు డైరక్టర్ కార్యాలయంలో జిల్లా పరిధిలోని సీడీపీఓలతో సమావేశం నిర్వహించారు. సుమారు 42 రోజుల పాటు అంగన్‌వాడీల సమ్మె నేపధ్యంలో ఇప్పటి వరకు అంగన్‌వాడీ కేంద్రాల్లో కార్యకర్తలు, సహాయకులు ఎంత మంది విధుల్లో యధావిధిగా చేరారు, ఎన్ని కేంద్రాలు తెరుచుకున్నాయి, సమ్మెకు ముందు ఎన్ని కేంద్రాలు అంగన్‌వాడీలతో పనిచేశాయి తదితర వివరాలతో పాటు పౌష్టికాహారం నిల్వల వివరాలను అందరూ సీడీపీఓలు తమ తమ జాబితాను తయారు చేసి ఎప్పటికప్పుడు పీడీ కార్యాలయానికి నివేదికను పంపాలని ఆమె సూచించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లోని పిల్లలకు ఆయా కేంద్రాల పరిధిలోని బాలింతలు, గర్భిణులు, కిషోర బాలికలకు పౌష్టికాహారాన్ని యధావిధిగా అందేటట్లు ప్రత్యేక చొరువ తీసుకోవాలని ఆమె సూచించారు. అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు తరచూ అంగన్‌వాడీ కేంద్రాలను పర్యవేక్షించి తగిన సూచనలు, సలహాలు కేంద్రాల కార్యకర్తలకు అందజేయాలని అందుకు సీడీపీఓలు ప్రత్యేక శ్రద్ద వహించాలన్నారు. ప్రతి సీడీపీఓ తమ పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రాల నిర్వహణను పర్యవేక్షించాలన్నారు. ఈ సమావేశంలో ఏపీడీ అనురాధ, వింజమూరు, కావలి, కందుకూరు, అనంతసాగరం, నెల్లూరు అర్బన్, రాపూరు, వెంకటాచలం, కోవూరు, ఉదయగిరి, ఉలవపాడు సీడీపీఓలు పద్మజ, సౌజన్య, సెమిస్రా, పద్మావతి, అన్నపూర్ణ, సునంద, విజయలక్ష్మీ, జ్యోతి, లావణ్య, విజయ్ కుమారి అలాగే జిల్లాలోని అన్ని ప్రాజెక్టు పరిధిలోని సీడీపీఓలు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ బాలికా దినోత్సవం



**బుచ్చి జనవరి 24 ప్రభాతవార్త :** జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా నారాయణపురం (దక్షణ మిట్టలో)ని పాఠశాలలో మహిళలు శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖపై అవగాహన కల్పించారు. ఈకార్యక్రమం డాక్టర్ చీదరాల చెన్నయ్య నేతృత్వంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు జనవరి 24న సమాజంలోని బాలికల సంరక్షణ హక్కులు, ఆరోగ్యం, విద్య, సామాజిక ఎదుగుదల తదితర అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. 2008లో మహిళా మరియు శిశు అభివృద్ధి మంత్రిత్వ శాక మరియు భారత ప్రభుత్వం చే ప్రారంభించ బడింది అని చెప్పారు. బాలికలపై లైంగిక వేదింపులు ఆపి వారిని చైతన్య పరుచుటకు పాఠశాల విద్య ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అరవండి చెప్పండి, పరుగెత్తండి అని తెలిపారు. ప్రతి ఒక్కరు ఆడబిడ్డల అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు. ఆడపిల్ల దేశానికి గర్వకారణమని అన్నారు. ఈ సందర్భంగా ఆయన తన సొంత డబ్బులతో కొనుగోలు చేసిన రెడిమెడీ దుస్తులను పంపిణి చేశారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయురాలు టి.కల్పన, యం.గోవర్ధన్, అంగర్వాడ వర్కర్ రాజేశ్వరీ, గ్రామస్తులు తదితరులున్నారు.

## మహిళల అభ్యున్నతే జగనన్న లక్ష్యం



**బుచ్చి జనవరి 24 ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అన్ని రంగాలలో మహిళలకు ప్రాధాన్యత నిచ్చారని మహిళల అభ్యున్నతే ఆయన లక్ష్యమని చైర్‌పర్సన్ మోర్ల సుప్రజ తెలిపారు. బుచ్చి సమాఖ్య 4 సర్వసభ్య సమావేశంలో పాల్గోన్న సందర్భంగా ఆమె మాట్లాడారు. బుచ్చి రెడ్డిపాలెం 6,7 వార్డులలో ఈ రోజు జి.బి మీటింగ్ నిర్వహించారు. మహిళకు, జగనన్న తోడు, ఆసరా లాంటి కార్యక్రమాల ద్వారా వారిని అన్ని విధాలా ప్రోత్సహిస్తున్నారని ఆమె ప్రశంసించారు. అనంతరం 7 వవార్డు కౌన్సిలర్ షేక్ .షకిలా బేగం మాట్లాడుతు పొదుపు సంఘాల ద్వారా మహిళలను ఆర్ధికంగా బలోపేతం చేస్తున్న ఆదర్శ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అని ఆమె కొనియాడారు. మెప్మాలో కలిసిన తరువాత బుచ్చిరెడ్డిపాళెంలో సంఘబంధాలు బలోపేతం అయ్యాయని ఆమె ప్రశంసించారు. ఆర్‌పి షబ్నం మరికొన్ని కొత్తగ్రూప్‌లు చేయాలని ఆమె సూచించారు. జగన్‌మోహన్‌రెడ్డి ఏదైనా చెప్పాడంటే చేస్తాడని ఆమె తెలిపారు. మన శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి, మన చైర్‌పర్సన్‌మోర్ల సుప్రజ వీరందరి సహకారంతో బుచ్చిరెడ్డిపాళెంలో మరిన్ని పొదుపు గ్రూప్‌లు ఏర్పాటు చేయాలని ఆమె సూచించారు. ఈకార్యక్రమంలో మెప్మా సిఇఒ నర్మద, పొదుపు మహిళలు, చైర్‌పర్సన్ మోర్ల సుప్రజను, కౌన్సిలర్ షేక్ .షకిలా బేగంను సన్మానించారు.

## భాజపా సానుభూతిపరులపై హత్యయత్నం కేసులు దారుణం

**వెంకటాచలం ఎజనవరి 24 ప్రభాతవార్త :** చిన్నపాటి వివాదాలు కూడ పోలీసులు హత్యాయత్నం కేసులు నమోదు చేసి మూడు రోజులుగా స్టేషన్‌లో పెట్టి ఇబ్బందికి గురి చేశారని దీనిపై జిల్లా ఎస్పీ విచారణ జరిపి న్యాయం చేయాలని మండల భాజపా అధ్యక్షులు కుంచె శ్రీనివాసులు యాదవ్ డిమాండ్ చేశారు. నాలుగు రోజులు క్రితం నిడిగుంటపాళెంలో జరిగిన చిన్న వివాదం జరిగితే భాజపా సానుభూతి పరులపై హత్యాయత్నం కేసు నమోదు చేసి కుటుంబ సభ్యులు స్టేషన్‌కి ఎందుకు అరెస్ట్ చేశారని ప్రశ్నంచగా మహిళలపై పోలీసులు దురుసుగా ప్రవర్తించారని మహిళలు వాపోయారు. న్యాయస్ధానంలో హాజరుపరిస్తే న్యాయమూర్తి డిమాండ్‌ను తిరస్కరించారని పేర్కోన్నారు. హత్యాయత్నం కేసుపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరారు.

## డబ్బులు పంచిన వ్యక్తికి ఓటు వేయకండి



**కలిగిరి, జనవరి24, ప్రభాతవార్త;** ఓటుకు డబ్బులు ఇచ్చి ఓటువేయమంటే అలాంటివ్యక్తికి ఓట్లు వేయరాదని ఆమాద్మీపార్గీ రాష్ట్రవ్యవహారాల ఇన్చార్జీ మునినాయుడు తెలిపారు. బుదవారం ఉదయగిరి నియోజకవర్గ ఆమాద్మీపార్టీ పరచయ కార్యక్రమానికి ముని నాయుడు ముఖ్యఅతిదిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమాద్మీపార్టీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం జరిగిన ఈకార్యక్రమంలో ముని నియుడు మాట్లాడుతూ డిల్లీ తరహాపాలన కావాలంటే ప్రజలు ఆమాద్మీ పార్టీని ఆదరించాలన్నారు. ఇప్పుడున్న పాలక పక్షం, ప్రతిపక్ష పార్టీలు ప్రజల్ని మోసం చేశాయన్నారు. పార్టీ సిద్దాంతాలను ప్రజలకు వివరించారు. ఈకార్యక్రమంలో సిరా రమేష్, ఉదయగిరి ఇన్చార్జీ అరిగెల శ్రానివాసులు తదితరులు పాల్గొన్నారు.

## ట్రస్టు సేవలు అభినందనీయం



**కోవూరు జనవరి 24 ప్రభాతవార్త :** రెడ్డయ్య చారిటబుల్ ట్రస్టు గత నాలుగు సంవత్సరాలుగా చేపడుతున్న సామాజిక సేవా కార్యక్రమాలు అభినందనీయమని, ఇదే స్ఫూర్తిని వారు నిరంతరం కొనసాగించాలని కోవూరు టీడీపీ ఇన్‌చార్జి పోలంరెడ్డి దినేష్‌రెడ్డి పేర్కొన్నారు. కోవూరు మండలం పడుగుపాడు పంచాయతీ లక్ష్మీనారాయణ పురం గ్రామంలో బుధవారం రెడ్డయ్య నాల్గవ వర్ధంతిని పురస్కరించుకుని వారి కుమారులు ట్రస్టు ద్వారా రెడ్‌క్రాస్ సహకారంతో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో యువత రక్తదానం చేయాలనేది ఒక ప్రధాన ధ్యేయంగా పెట్టుకోవాలన్నారు. ప్రాథమిక దశ నుంచే రక్తదానంపై అవగాహన చేసుకోవాలన్నారు. కరోనా సమయంలో కూడా ఈ చారిటబుల్ ట్రస్టు ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టారని, ఇందుకు వారిని ప్రత్యేకంగా అభినందిస్తున్నామన్నారు. ట్రస్టు చైర్మన్ ప్రసాద్ మాట్లాడుతూ తమ తండ్రిని ఆదర్శంగా తీసుకుని గత నాలుగు సంవత్సరాలుగా ఈ సామాజిక సేవా కార్యక్రమాలను చేపడుతున్నామన్నారు. ఈ సందర్భంగా రెడ్డయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ రక్తదాన శిబిరంలో 30 యూనిట్ల రక్తాన్ని రెడ్‌క్రాస్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ కన్వీనర్ మల్లారెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ పెంచలయ్య, టీడీపీ నేతలు చైతన్య, శ్రీనివాసులు, నాటకరాణి వెంకట్, ఫైరోజ్, మాజీ ఉపసర్పంచ్ ఆదెయ్య, శంకర్‌రావ, తదితరులు ఉన్నారు. – క్రీడా దుస్తులు పంపిణీ నెల్లూరు జిల్లా నుంచి రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన క్రీడాకారులకు ట్రస్టు ద్వారా క్రీడా దుస్తులను బుధవారం పంపిణీ చేశారు. తమ తండ్రి ఆశయాలను కొనసాగిస్తూ ముందుకు సాగుతామని ఈ సందర్భంగా ట్రస్టు చైర్మన్ ప్రసాద్, మేనేజింగ్ డైరెక్టర్ శంకర్‌రావులు తెలిపారు.

## వెంకట సుబయ్య చిత్రపటానికి నివాళులర్పించిన బియంఆర్



**బిట్రగుంట, జనవరి 24 ప్రభాతవార్త :** బోగోలులో మద్దిబోయిన శేషాద్రి యాదవ్ తండ్రి మద్దిబోయిన వెంకట సుబ్బయ్య పెద్దకర్మ బుధవారం జరిగింది. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్‌రావు పాల్గొని వెంకట సుబ్బయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బియంఆర్ గ్రూప్ డైరెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి, బోగోలు మండల వైసిపి కన్వీనర్ వీరరఘుయాదవ్‌లు పాల్గొన్నారు.

## భూములు కోల్పోయిన రైతులతో ఆర్డివో సమావేశం

**ఉదయగిరి, జనవరి24, ప్రభాతవార్త :** ఉదయగిరి మండలం కుర్లపల్లి గ్రామంలో ఆత్మకూరు ఆర్డీవో మధులత ఎన్‌హెచ్‌బిజి 167హైవే నిర్మాణంలో భూములు కోల్పోయిన రైతులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ రైతులు ప్రభుత్వం ఇస్తున్న నష్టపరిహారాన్ని పెంచాలని సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు కల్లూరి వెంకటేశ్వర్లు రెడ్డి ఆధ్వర్యంలో రైతులతో కలిసి ధర్నా నిర్వహించడం జరిగిందని తెలిపారు. జిల్లా కలెక్టర్ దృష్టికి ఈ సమస్యను తీసుకుని వెళ్లడం ద్వారా భూములు కోల్పోయిన రైతులకు పరిహారాన్ని పెంపొందించే విషయమై చర్చలు జరుపుతున్నట్లు తెలిపారు. రైతులతో జరిగిన చర్చల సారాంశాన్ని ఉన్నతాధికారులకు నివేదిస్తామి తెలిపారు. ఈ కార్యక్రమంలో కుర్రపల్లి రైతులు, ఉదయగిరి తహాశీల్దార్ సానా శ్రీనివాసులురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విఆర్‌వోల లాగిన్‌లో జగనన్న కాలనీల రిజిస్ట్రేషన్లు



**ఉదయగిరి, జనవరి24, ప్రభాతవార్త :** ఉదయగిరి మండలంలోని సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో ఉదయగిరి, సీతారామపురం, వరికుంటపాడు ,దుత్తలూరు మండలాలకు సంబంధించిన విఆర్‌వోలకు సీనియర్ అసిస్టెంట్ బి.చైతన్య ఆధ్వర్యంలో రిజి స్ట్రేషన్‌లో తర్ఫీదు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన జీవో ప్రకారం ఇకనుండి జగనన్న కాలనీలను, జగనన్న సైట్లను సచివాలయ పరిధిలో ఆయా పంచాయతీల్లోని విఆర్‌వో, పంచాయతీ కార్యదర్శుల లాగిన్‌లలో రిజిస్ట్రేషన్ చేసుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందన్నారు. అందులో భాగంగా ప్రభుత్వం ఇచ్చిన మార్గదర్శకాలను విఆర్‌వోలకు ట్రైనింగ్ ఇప్పించడం జరిగిందని తెలిపారు. లబ్ధిదారుడు ప్రభుత్వం తనకు కేటాయించిన జగనన్న కాలనీలకు సంబంధించిన పట్టాదారు రిజిస్ట్రేషన్ విఆర్‌వోలకు సరైన పత్రాలు అందజేసి వారిద్వారా రిజిస్ట్రేషన్ పట్టా పొందవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో విఆర్‌వోలు వెంకట్, అనూష, దయానా, బిల్లుపాటి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## యానాదులపై దాడి చేయడం అన్యాయం



**అల్లూరు, జనవరి 24 ప్రభాతవార్త :** అల్లూరు మండల పరిధిలోని బట్రకాగొల్లు గ్రామంలో యానాదులపై దాడి చేయడం అన్యాయమని బుధవారం అల్లూరు తహాశీల్దార్ కార్యాలయం వద్ద దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్.మల్లి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి తహాశీల్దార్ చంద్రశేఖర్‌కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఎస్.మల్లి మాట్లాడుతూ బట్రకాగొల్లు గ్రామ పొలాల వద్ద మంగళవారం చేవూరి సురేష్ అనే గిరిజనుడిపై బి.మహేష్, సుధాకర్‌లు దాడి చేయడం దుర్మార్గమైన విషయమన్నారు. జగనన్న ప్రభుత్వం వచ్చినప్పటి నుండి దళిత, గిరిజనులపై దాడులు ఎక్కువైపోయాయని తెలిపారు. పోలీస్ స్టేషన్లలో కూడా న్యాయం జరగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. యానాది సంఘం రాష్ట్ర అధ్యక్షులు కె.సి.పెంచలయ్యపై కూడా అనేక కేసులు పెట్టారన్నారు. గిరిజనులపై దాడి చేయడం వల్ల బట్రకాగొల్లు గ్రామంలో శాంతిభద్రతలు క్షీణించకుండా యానాదులకు రక్షణ కల్పించాలని, వారి పొలాలకు నీటి సౌకర్యం కల్పించాలని, భూ సమస్యలు వుంటే పరిష్కరించాలని తహాశీల్దార్‌కు తెలియజేసి బాధితుడు చేవూరి సురేష్‌కు తగిన రక్తగాయాన్ని చూపించారు. పోలీస్ అధికారులకు తెలియజేసి న్యాయం చేయాలని కోరారు. ఈ ధర్నాలో దళిత నాయకులు సాల్మన్‌రాజు, యానాది సమైఖ్య జిల్లా అధ్యక్షురాలు బాపట్ల సత్యవతమ్మ, చేవూరి శాంతమ్మ, సుమారు వంద మంది గ్రామస్తులు పాల్గొన్నారు.

## కావలి డిపో కార్మికులకు ఎల్లవేళలా అండగా ఉంటా



**కావలి, జనవరి 24 ప్రభాతవార్త :** కావలి డిపో కార్మికులకు ఎల్లవేళలా అండగా వుంటానని కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి తెలిపారు. కావలి ఆర్టీసి డిపోలో డ్రైవర్స్‌డే వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడారు. ఇంధన పొదుపులో, ప్రమాదరహిత డ్రైవింగ్‌లో కావలి డిపోకు రాష్ట్ర స్థాయి గుర్తింపు లభించడం తనకెంతో గర్వకారణంగా వుందన్నారు. వందలాది కిలోమీటర్లు బస్సులు నడుపుతూ ప్రయాణికులను క్షేమంగా గమ్య స్థానం చేరుస్తున్న డ్రైవర్ల పట్ల సానుభూతి, కృతజ్ఞత కలిగి వుండాలన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఆర్టీసి కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా చేయడం చారిత్రాత్మక నిర్ణయమన్నారు. కావలి డిపో డ్రైవర్లు ప్రతి ఏట ప్రమాదరహిత డ్రైవింగ్, ఇంధన పొదుపులో అవార్డులు సాధించడం తనకెంతో సంతోషంగా వుందన్నారు. కావలి డిపో సిబ్బందికి అన్ని అవసరాలలో అండగా వుంటానన్నారు. కావలి డిపో మేనేజర్ రాపూరు శ్రీనివాసులు మాట్లాడుతూ ఇటీవల కావలి పట్టణంలో డ్రైవర్‌పై దాడి జరిగినప్పుడు ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి చూపిన చొరవతో నిందితులు వెంటనే బంధించబడ్డారన్నారు. ఎమ్మెల్యే ఆదేశాలతో అధికంగా బడి బస్సులు నడుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో అత్యధిక ఇంధన పొదుపు సాధించిన 25 మంది డ్రైవర్లను ప్రశంసా పత్రాలతో, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డిని, ఆర్యవైశ్య కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ కుప్పం ప్రసాద్‌లను ఘనంగా సత్కరించారు. ఎయంసి చైర్మన్ సన్నిబోయిన ప్రసాద్ యాదవ్, జెడ్పీటీసీ జంపాని రాఘవులు, వైసిపి నాయకులు జనిగర్ల మహేంద్ర యాదవ్, అమరా వేదగిరి సుబ్బరాయుడు గుప్తా, గంధం ప్రసన్నాంజనేయులు, పందిటి కామరాజు, షేక్ షాహుల్ హామీద్, కావలి డిపో అసిస్టెంట్ మేనేజర్ కె.వి.ఆర్.బాబు, అసిస్టెంట్ ఇంజనీర్ ఎస్.కె.ఖాజామొహిద్దీన్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ దాకారపు రవిప్రకాష్, ఎస్.కె.మస్తాన్, కె.వి.రమణయ్య, చెంచురామయ్య, వెంకటేశ్వర్లు, రఘునాధరెడ్డి, రవూఫ్‌ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధులకు దుప్పట్లు, భోజన ప్యాకెట్లు పంపిణీ



**కావలి రూరల్, జనవరి 24 ప్రభాతవార్త :** కావలి పట్టణం వెంగళరావునగర్‌లోని సంయుక్త సేవా సంస్థ కార్యాలయంలో బుధవారం సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు గంగపట్నం సురేంద్ర ఆధ్వర్యంలో వృద్ధులకు దుప్పట్లు, భోజన ప్యాకెట్లు అందజేశారు. కావలి పట్టణానికి చెందిన నంది అవార్డు గ్రహిత, మొట్టమొదటగా కావలిలో ఫోటో స్టూడియో ఏర్పాటు చేసిన స్వర్గీయ పులిశెట్టి వెంకట సుబ్బారావు 2వ వర్ధంతి సందర్భంగా ఆయన సతీమణి ఈశ్వరమ్మ, కుమార్తె శ్రీమేధా, నృత్య కళానిలయం స్థాపకురాలు సరయు, అల్లుడు కె.లీలాకృష్ణ, కొడుకు వివ స్టూడియో స్థాపకులు మల్లిక్, కోడలు కృష్ణవేణి, చిన్నకుమార్తె సంధ్య, అల్లుడు శ్రీనివాస్, మనుమడు, మనుమరాళ్లు విశాల్, గీతికా, హాసిని, లోహిత్, హేమచరణలు పాల్గొని నిరుపేదలకు దుప్పట్లు, భోజనం వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత సంక్షేమాధికారి షేక్ ఖాదర్‌బాషా, బి.వి.ఫౌండేషన్ అధ్యక్షులు యం.వి.ప్రసాదరావులు మాట్లాడుతూ వెంకట సుబ్బారావు 2వ వర్ధంతి సందర్భంగా పేదలకు దుప్పట్లు, భోజన ప్యాకెట్లు అందజేయడం చాలా సంతోషంగా వుందని తెలిపారు.

## మహిళా సంక్షేమానికి వైఎస్సార్ ఆసరా



**జలదంకి, జనవరి24, ప్రభాతవార్త :** మహిళామ తల్లుల కుటుంబాలలో వెలుగులు నింపేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డివైఎస్సార్ ఆశరాతో అండగ నిలుస్తున్నాడని ఉదయగిరి నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ సమన్వయకర్త మేకపాటి రాజగోపాలరెడ్డి పేర్కొన్నారు. బుదవారం జలదంకి జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాల క్రీడామైదానంలో అట్టహాసంగ జరిగిన వైఎస్సార్ ఆసరా కార్యక్ర మానికి ఆయన ముఖ్యఅతిదిగ హాజరయ్యారు. ఈ సందర్భంగ మండలంనుంచి పెద్దసంఖ్యలో హాజరైన మహిళలను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. ఎన్నికల వాగ్దానాలలో భాగంగ మన సిఎం జగన్‌మోహన్‌రెడ్డి మహిళల ఉద్దారక ఆసరాను మూడువిడతలగ కోట్లాదిరూపాలు విడుదలచేసి సంక్షేమ సారదిగ నిలిచాడని చివరగ నాల్గవ విడతగ ప్రస్తుత కార్యక్రమమని వివరించారు. దేశ చరిత్రలో ఆడపడుచులకు కోట్లాడి రూపాయల సాయమందించిన ఘనత మన జగన్‌మోహన్‌రెడ్డిది అన్నారు. అదికూడా ఎలాంటి అవకతవకలకు ఆస్కారం లేకుండ నేరుగ వారిఖాతాల్లోకి బటన్‌నొక్కి జమచేయడం ఎంతో పారదర్శక మన్నారు. గత చంద్రబాబు పాలనలో చెడుమాత్రమే చేసిన చరిత్ర వుండేదని నేడు మన జగనన్న ఇచ్చిన మాటకు కట్టుబడి ఎన్ని కష్టాలున్న లెక్కచేయక దైర్యంగ ముందుకు పోతున్న డైనమిక్ సిఎంని కొనియాడబడుతున్నాడని శ్లాఘించారు. తన సమర్ద పాలనతో అన్నివర్గాలవారి కితాబులందుకుంటున్న జగనన్న తిరిగి మరోమారు ముఖ్యమంత్రిగ రాష్టానికి ఉండాల్సిన అవసరం ఎంతైనా వుందన్నారు. అందుకే అందరు అండగ వుండి రాబోయే ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి అండగ వుండాలని పిలుపునిచ్చారు. ఆపిలుపుకు స్పందించిన వేలాదిగ హాజరైన మహిళలు అండగవుంటాం అంటు హర్షద్వానాల మద్య బదులిచ్చారు. మహిళల ఉత్సాహంచూసిన రాజగోపాలరెడ్డి మరింతగ జగనన్న పాలనగూర్చి వివరించారు. అనంతరం జగనన్న చిత్రపటానికి పాలభిషేకం చేశారు. చెక్కులను మహిళలకు అందజేశారు. అంతకుముందు కెయిరోడ్‌నుంచి మహిళలు ఆయనకు పూలవర్షంతో ఆయనకు స్వాగతం పలికారు. ఈసందర్భంగ రాజగోపాలన్న ఎం.ఎల్.ఎ అంటు సభికులు నినాదాలు చేశారు. వారు ఏర్పాటుచేసిన స్టాల్స్‌ను రాజగోపాలరెడ్డి తిలకించి ముగ్ద డైనాడు. అలాగే సాభాప్రాంగణంలో రంగు, రంగుల రంగవల్లులతో కళకళలాడేలా చేశారు. ఇది చూపరులను ఎంతగానో ఆకట్టుకుంది. ఈకార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పాలవల్లి మాలకొండారెడ్డి, జిల్లా ప్రచారకార్యదర్శి ఇస్కామ దన్‌మోహన్‌రెడ్డి, సొసైటి అద్యక్షుడు కేతిరెడ్డి రవింద్రారెడ్డి, మండల సచివాలయాల కన్వీనర్ తిప్పారెడ్డి ఇందిరమ్మ జట్.పి.టి.సి సభ్యురాలు శివలీలమ్మ, పార్టీ నేతలు ఎస్.వి శేషారెడ్డి, కోర్సి పాటి రామిరెడ్డి, తమ్మినేని సతీష్‌బాబు, రావి ప్రసాద్‌నాయుడు, గొట్టిపాటి ప్రసాద్‌నాయుడు , గుర్రం జగ్గయ్యానాయుడు, నరసారెడ్డి, బి.వి కృష్ణారెడ్డి, వంటేరు లక్ష్మీనరసారెడ్డి, సర్పంచ్‌లు జలదంకి సర్పంచ్ చలంచర్లఅనూరాధ, జమ్మలపాళెం సర్పంచ్ బుర్రిశ్రీవేణి, కాకాని మహదేవ, గుమ్మడి రమేష్, అన్నవరం సర్పంచ్ గుమ్మడి మార్తమ్మ, తదితర పార్టీ నేతలువెలుగు ఏరియాకోఆర్డినేటర్ శేషారెడ్డి, ఎపిఎం శ్రీధర్‌రావు, తహసి ల్దార్ రమణారావు, పలువురు అదికారులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సాయి స్కూల్ ఆఫ్ నర్సింగ్ విద్యార్థులు రక్తదానం




**కావలి రూరల్, జనవరి 24 ప్రభాతవార్త :** కావలి సమీపం జమ్మలపాళెంలోని శ్రీ సాయి స్కూల్ ఆఫ్ నర్సింగ్ కళాశాల వద్ద బుధవారం కావలి రెడ్‌క్రాస్ రక్తకేంద్రం ఆధ్వర్యంలో 12 మంది విద్యార్థులు రక్తదానం చేశారు. 20 మంది విద్యార్థులకు రక్తగ్రూప్ పరీక్షలు నిర్వహించారు. రక్త కేంద్ర నిర్వహణ కమిటీ సభ్యులు కె.హరి నారపరెడ్డి రక్తదానంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ గోసల దశరధరామిరెడ్డి, నర్సింగ్ విద్యార్థులు పాల్గొన్నారు.

## జివిఎస్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా జాతీయ బాలికల దినోత్సవం

**ఉలవపాడు, జనవరి24, ప్రభాతవార్త :** ఉలవపాడు జివిఎస్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి.ఎల్.సుధారాణి అధ్యక్షతన జాయతీ బాలికల దినోత్సవాన్ని ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ వారి నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రిన్సిపల్ మాట్లాడుతూ బాలికల సాధికారతను సాధించి సమాజంలో ఉన్నతమైన స్థానాలు ఆధిరోహించాలని ఆమె సూచించారు. ఎమెన్ ఎంపవర్మెంట్ సెల్ కోఆర్డినేటర్ డాక్టర్ బి.సుజాత, ఎన్. హరిత, విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పెద్దపట్టపుపాలెంలో ఎనిమిదో తరగతి విద్యార్థులకు ట్యాబులు పంపిణీ



**ఉలవపాడు, జనవరి24, ప్రభాతవార్త :** ఉలవపాడు మండలం పెద్దపట్టపుపాలెం గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ట్యా బులు పంపిణీ జరిగింది. ఈ కార్యక్రమం పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్‌కె సలాం భాషా ఆధ్వర్యంలో బుధవారం 49 మంది విద్యార్థులకు ట్యాబుల పంపిణీ చేశారు. అనంతరం జాతీయ బాలికల దినోత్సవాన్ని ఆడపిల్లలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా టీచర్స్ ప్రసంగిస్తూ నేటి విద్యార్థినిలే రేపటి మహిళా మానులుగా ఎదిగి సమాజానికి సేవ చేసి సమాజానికి ఉపయోగపడాలని వారు విద్యార్థులను కోరారు. ఈ కార్యక్రమంలో డి.నీరజ, సౌభాగ్యం, అనురాధ, నాగమల్లేశ్వరి, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఉలవపాడులో ఘనంగా జయహో బీసీ సదస్సు

**ఉలవపాడు, జనవరి24, ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ పిలుపుమేరకు, జయహో బిసి కార్యక్రమాన్ని ఉలవపాడులోని పార్టీ కార్యాలయంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గపార్టీ ఇన్‌చార్జి ఇంటూరి నాగేశ్వరరావు పార్లమెంట్ పరిదిలోని వివిధ బిసి కమిటీల నాయకులు హాజరైయ్యారు. మండలంలోని అన్ని గ్రామాల నుండి బిసినాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున ఈ సదస్సుకు తరలివచ్చి జయప్రదం చేశారు. ఈ సందర్భంగా ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ ఎన్నికలకు ముందు బీసీలకు అనేక హామీలు ఇచ్చి, అధికారంలోని వచ్చిన తర్వాత వారిని అన్ని విధాలా మోసం చేసిన ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అని విమర్శించారు. టిడిపి హయాంలో బీసీలను అన్ని విధాలుగా ఆదుకుంటే, ఈ ప్రభుత్వంలో వైసీపీ ప్రజాప్రతినిధులే బీసీలపై హత్యలు, దాడులకు తెగబడ్డారన్నారు. ఒకవైపు ముఖ్యమంత్రి ఏమో నా బీసీలు అంటూ చిలకపలుకులు పలుకుతుంటారని, మరోవైపు ఎలాంటిప్రాధాన్యత ఇవ్వకుండా అవమానాలుపాలు చేస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా ఉలవపాడుకు చెందిన షేక్.ఖాజా రహంతుల్లా, ఇంటూరి నాగేశ్వరరావు సమక్షంలో తెలుగుదేశంపార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ బిసిసెల్ అధ్యక్షులు మద్దసారి కృష్ణ, మండల బీసీసెల్అధ్యక్షులు ఒగుబోయినయానాది ,బాజీ, మాధవ, ప్రసాద్, బాలమురళీ, శేషయ్య, మల్లికార్జున, శ్రీను, ప్రభావతమ్మ, సుబ్బరత్తమ్మ, శివ, హనుమంతురావు, మహేంద్ర, భాస్కర్‌పార్టీనాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## భవితాకేంద్రంలో క్రీడా సామాగ్రి వితరణ



**బుచ్చి జనవరి 24 ప్రభాతవార్త** స్ధానిక భవితా కేంద్రంలో బుదవారం బుచ్చిరెడ్డిపాళెం మండలం విద్యాశాఖాధికారి ఎం.దిలీప్‌కుమార్ చేతుల మీదుగా దివ్యాంగులకు క్రీడా సామాగ్రిని పంపిణి చేశారు. దివ్యాంగులకు క్రీడా సామాగ్రిని అందజేసిన చేజర్ల తహసిల్దారు పాలా కృష్ణను ప్రత్యేకంగా అభినందించారు. ఈకార్యక్రమంలో విశ్రాంత ఉపాధ్యాయులు పి.శ్రీనివాసులు, సహిత ఉపాధ్యాయులు బి.శ్రీనివాసులురెడ్డి, సిహెచ్ శేషమ్మ, విద్యార్థులు పాల్గోన్నారు.

## ఇందుపూరు విష్ణువర్ధన్‌రెడ్డి నేత్రదానం



**బిట్రగుంట, జనవరి 24 ప్రభాతవార్త** బోగోలు మండలం కోవూరుపల్లి గ్రామానికి చెందిన ఇందుపూరు విష్ణువర్ధన్‌రెడ్డి(28) తన మరణానం త రం బుధవారం కుటుంబ సభ్యుల అంగీకారంతో నేత్రాలు దానం చేశా రు. మృతుడు మండల టిడిపి మాజీ అధ్యక్షుడు స్వర్గీయ ఇందుపూరు ధనుంజయరెడ్డి ఏకైక కుమారుడు. కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో కోవూరుపల్లిలో అంత్యక్రియలు నిర్వహించారు. మృతుడికి భార్య, కుమార్తె వున్నారు.

## రేషన్ పంపిణీలో అవకతవకలు జరిగితే సహించేది లేదు

**బిట్రగుంట, జనవరి 24 ప్రభాతవార్త** బోగోలు మండలంలో యండియు వాహనాల ద్వారా రేషన్ పంపిణీలో అవకతవకలు జరగకుండా సక్రమంగా పంపిణీ చేయకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని డిప్యూటీ తహశీల్దార్ జి.వెంకటేశ్వర్లు హెచ్చరించారు. బుధవారం మండల తహశీల్దార్ కార్యాలయంలో రేషన్ డీలర్లు, ఎండియు ఆపరేటర్లతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యండియు వాహనాల ద్వారా రేషన్ సరుకులు సక్రమంగా అందడం లేదని పలు ఫిర్యాదులు అందుతున్నాయని ఆపరేటర్లు పద్ధతి మార్చుకోకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు. రేషన్ డీలర్లు కూడా డిడిలు సకాలంలో చెల్లించి సరుకులు ఎండియు ఆపరేటర్లు సకాలంలో అందజేసి పంపిణీకి సహకరించాలని ఆదేశించారు.

## నేడు మండలంలో రాజ్యసభ సభ్యులు విపిఆర్, ఎమ్మెల్యే విస్తృత పర్యటనలు

**బిట్రగుంట, జనవరి 24 ప్రభాతవార్త** బోగోలు మండలంలో ఈ నెల 25వ తేది కావలి శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి, రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిలు విస్తృతంగా పర్యటించనున్నట్లు మండల వైసిపి కన్వీనర్ మద్దిబోయిన వీరరఘు తెలిపారు. మండలంలోని నాగులవరం, బంగారుపాలెం, జువ్వలదిన్నె గ్రామాలలో జరిగే వాటర్ ప్లాంట్ ప్రారంభోత్సవంలో వారు పాల్గొంటారని తెలిపారు. కావున పార్టీ నేతలు ఈ కార్యక్రమాలలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## 67వ స్కూల్ గేమ్స్‌కు ఎంపికైన జెబి విద్యార్థిని



**కావలి రూరల్, జనవరి 24 ప్రభాతవార్త** ఈ నెల 24వ తేది నుండి కర్ణాటక రాష్ట్రంలోని మాండ్య నందు జరుగు 67వ నేషనల్ స్కూల్ గేమ్స్‌కు కావలి పిహెచ్ఆర్ జవహర్ భారతి జూనియర్ కళాశాలలో ఫిషరీస్ మొదటి సంవత్సరం విద్యార్థిని పి.కీర్తన ప్రతిభను చూపి స్థానం సాధించారు. ఈ సందర్భంగా కళాశాలలో బుధవారం విశ్వోదయ సంస్థల రెక్టార్ దొడ్ల వినయ్‌కుమార్‌రెడ్డి, జవహర్ భారతి జూనియర్ కళాశాల కరస్పాండెంట్ పి.వి.వంశీమోహన్, ప్రిన్సిపాల్ యం.శామ్యూల్‌రాజ్, ఫిజికల్ డైరెక్టర్ బ్రహ్మయ్య, నాగేశ్వరరావులు విద్యార్థిని కీర్తనను అభినందించారు.

## నూతన ఎస్సై గా తిరుపతయ్య



**వరికుంటపాడు, జనవరి 24, ప్రభాతవార్త** : వరికుంటపాడు మండల నూతన ఎస్సైగా తిరుపతయ్య బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో భాధ్యతలు స్వీకరించారు. ఈయన కందుకూరు రూరల్ పోలీస్ స్టేషన్ లో ఎస్సై గా విధులు నిర్వహిస్తూ సాధారణ బదిలీల్లో భాగంగా వరికుంటపాడు కు వచ్చారు. ఇక్కడ పనిచేస్తున్న ఎస్సై సుమన్ నెల్లూరు వీఆర్‌కు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ప్రతి ఒక్కరి అందుబాటులో ఉండి శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తానన్నారు. అసాంఘీక కార్యాక్రమాలకు పాల్పడేవారిపై కఠిన చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు.

## అధిక రసాయనిక ఎరువులను వినియోగించవద్దు



**వరికుంటపాడు, జనవరి 24, ప్రభాతవార్త** : పంటలలో అధిక రసాయనిక ఎరువులను వినియోగించవద్దని ఎవో రవికుమార్ సూచించారు. బుధవారం మండలంలోని జి.కొండారెడ్డిపల్లి, వరికుంటపాడు, విరువూరు గ్రామాల్లో సాగులో ఉన్న వరి, పచ్చి శనగ పంటలను ఆయన పరిశీలించి, రైతులకు పలు సూచనలు, సలహాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశువుల ఎరువులను వాడుతూ రసాయనిక ఎరువులను కొంత మేర తగ్గించి సమగ్ర పోషక యాజమాన్యం పాటించినట్లు అయితే చీడ పీడల సమస్యలను అదుపులో ఉంచుకోవచ్చన్నారు. ఈ పంట నమోదు ప్రక్రియను త్వరితిగతిన పూర్తి చేసుకోవాలనీ రైతులకు సూచించారు. ఈ కార్యక్రమములో విఎఎలు చంద్రశేఖర్, హరినాథ్, శారద తదితరులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని వ్యక్తి మృతి



**మనుబోలు, జనవరి 24, ప్రభాతవార్త** స్థానిక కోదండామపురం పెట్రోల్ బంకు వద్ద 42 సంవత్సరాలు వయస్సు కలిగిన గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందాడు. రెండు రోజులు క్రితం ఇక్కడ రోడ్డు పక్కన పడిఉన్న వ్యక్తిని స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు మృతేదహాన్ని మూడో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా మంగళవారం రాత్రి చనిపోయినట్లు పోలీసులు తెలిపారు. వెంటనే పోలీసులు మృతిచెందిన వ్యక్తి ఎవరు అనేది విచారణ చేపట్టారు.

## బద్దెవోలులో కిషోర్ బాలికలకు అవగాహన సదస్సు



**మనుబోలు, జనవరి 24, ప్రభాతవార్త** మండలంలో బద్దెవోలు గ్రామంలో బుధవారం కిషోర్ బాలికలకు అవగాహన సదస్సు నిర్వహించారు. జాతీయ బాలికా దినోత్సవంను పురస్కరించుకుని ఈ కార్యక్రమం చేపట్టినట్లు సూపర్‌వైజర్ రవణమ్మ చెప్పారు. ఈ సందర్భంగా కిషోర్‌బాలికలకు వ్యక్తిగత పరిశుభ్రత, బాల్యవివాహాలు గురించి, పౌష్టికాహారం గురించి, యుక్త వయస్సులో తీసుకోవాల్సిన జాగ్రత్తలను సూపర్‌వైజర్ రమణమ్మ వివరించారు. ఈకార్యక్రమంలో హెచ్‌ఎం ఎస్.చందన, ఏఎన్ఎం చంద్రకళ, ఎంఎల్‌హెచ్ చందన, అంగన్‌వాడీ టీచర్లు రాధ, ఎన్.ఉమామహేశ్వరి, సీహెచ్ దొరసానమ్మ పాల్గొన్నారు.

## బీజేపీ కార్యాలయంలో ఘనంగా రామకృష్ణారెడ్డి వర్ధంతి

**నెల్లూరు జనవరి 24, ప్రభాతవార్త-వైద్యం** భారతీయ జనతా పార్టీ దివంగత నేత, మాజీ నగరాధ్యక్షుడు రామకృష్ణారెడ్డి 25వ వర్ధంతిని, నగరంలోని రామ్మూర్తినగరలో ఉన్న బీజేపీ జిల్లా కేంద్ర కార్యాలయంలో రాష్ట్ర ఓబీసీమోర్చా ప్రధాన కార్యదర్శి బైరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బైరి మాట్లాడుతూ కార్యకర్తల అభ్యున్నతికి, ప్రజాసమస్యల పరిష్కారానికి నిలువెత్తు నిదర్శనం రామకృష్ణారెడ్డని కొనియాడారు. ఈ జిల్లాలో శక్తివంచన లేకుండా పార్టీ అభివృద్ధికి కృషిచేసిన గొప్పనాయకుడన్నారు. కార్యకర్తలకు ఆపదవస్తే నేనున్నాను అనే భరోసా కల్పించి అందరి అభిమానాలను చూరగొన్నాడన్నారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు చిలకా ప్రవీణ్, జిల్లా కార్యదర్శి గుత్తా అశోక్‌నాయుడు, బిజేవైఎం జిల్లా ఇన్‌చార్జ్ శ్రీనివాస్‌మోడీ, జిల్లా విస్తారక్ శ్రీకాంత్, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు సాయి, హాజరత్‌నాయుడు, పంత్రంగి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## బీదతో విశ్వబ్రాహ్మణ సంఘనేతలు భేటీ



**నెల్లూరు జనవరి 24, ప్రభాతవార్త-వైద్యం** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ శాసనమండలి సభ్యుడు బీద రవిచంద్రతో ఆంధ్రప్రదేశ్ విశ్వబ్రాహ్మన సంఘం నేతలు బుధవారం నగరంలోని మాగుంటలేఅవుట్‌లో ఉన్న బీద రవిచంద్ర కార్యాలయంలో ఆ సంఘ రాష్ట్ర అధ్యక్షుడు హనుమంతరావు ఆధ్వర్యంలో ఆయనని మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా విశ్వబ్రాహ్మణులు ఎదుర్కొంటున్న సమస్యలను ఆయన దృష్టికి తీసుకువెళ్ళారు. వాటితో రాష్ట్ర రాజకీయాలపై పలు అంశాలనే చర్చించారు. అనంతరం రవిచంద్రకి శాలువా కప్పి, పూలమాలతో సత్కరించి, గోవిందమాత మెమొంటోను అందచేశారు.

## సిపిఎండబ్ల్యాప డైరీని ఆవిష్కరించిన బీద రవిచంద్ర



**నెల్లూరు జనవరి 24, ప్రభాతవార్త-వైద్యం** కమ్యూనిటీ పారామెడిక్ వెల్ఫేర్ అసోసియేషన్ నెల్లూరు 2024 నూతన గ్రామీణ వైద్యుల డైరీని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ శాసనమండలి సభ్యుడు బీద రవిచంద్ర, బుధవారం ఆయన కార్యాలయంలో ఆవిష్కరించాడు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా టీడీపీ వైద్య విభాగం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ జడ్ శివప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమ్యూనిటీ పారామెడికల్ వెల్ఫేర్ అసోసియేషన్ నెల్లూరు అధ్యక్షుడు డాక్టర్ ఖాజామియా, వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ షేక్ సిరాజ్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ వివిఎల్ నారాయణరావు, మహిళా విభాగ అధ్యక్షురాలు ఎంవి సుకన్య, జె వెంకటరమణ, ధనలక్ష్మి, ముజాహిద్, రఫీ, ఎస్ దాని, పుష్ప, రాజేష్ పాల్గొన్నారు.

## కక్షసాధింపులు, జైళ్లలో పెట్టడం వైసిపి నైజం ,



**బుచ్చి జనవరి 24ప్రభాతవార్త** బిసిలను అన్ని విధాల అణగతొక్కిన ప్రభుత్వం వైసిపి ప్రభుత్వం అని కోవూరు నియోజవకర్గం ఇన్‌చార్జి పోలంరెడ్డి దినేష్‌రెడ్డి విమర్శించారు. బుచ్చిరెడ్డిపాళెంలోని లోటస్‌పాంట్‌లో జరిగిన జయహో బిసి కార్యక్రమంలో ఆయన మాట్లాడుతు జగన్‌మోహన్‌రెడ్డి బిసి కార్పోరేషన్ల పేరు చెప్పి వాటికి గుర్తింపు లేకుండా చేశారని విమర్శించారు. బిసిలకు పెద్ద పీట వేసిన పార్టీ తెలుగుదేశం అని ఆయన ప్రశంసించారు. బిసిలకు 32 శాతం రిజర్వేషన్ కల్పించింది కూడా చంద్రబాబునాయుడు అని ఆయన పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీకి వెన్నుముక బిసిలు అని ఆయన స్పష్టం చేశారు. తెలుగుదేశం పార్టీలో అన్ని పెద్ద పోస్టులలో బిసిలే అని అన్నారు. 75 వేల కోట్లు బిసిలకు సంబందించి నిదులు దుర్వినియోగం చేసిన సిఎం జగన్‌మోహన్‌రెడ్డి అని విమర్శించారు. రాష్ట్రంలో ప్రజలందరు దీనిని గమనిస్తున్నారు. రానున్న ఎన్నికలలో తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. అనంతరం బిసి నాయకులు మాజీ జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ చెంచలబాబుయాదవ్, కపిరి శ్రీనివాసులు, రాఘవేంద్ర, చెముకుల కృష్ణ చైతన్య, బత్తల హరికృష్ణా, గంపల అనిత, శివలక్ష్మి పలువురు ప్రసంగించారు. వైసిపి పాలనలో కక్ష సాధింపులు, మాట్లాడితే కేసులు పెట్టడం పోలీస్‌స్టేషన్‌లో వేయించడం జరిగిందని అన్నారు. 74 మంది బిసి నాయకులను పొట్టను పెట్టుకున్న రాక్షసుడు జగన్‌మోహన్‌రెడ్డి అని విమర్శించారు. తెలుగుదేశం పార్టీని గెలిపించుకునేందుకు మా ప్రాణాలు పణంగా పెడతామని కపిరి శ్రీనివాసులు, కపిరి రేవతి తెలిపారు. నిజాయితీకి మారుపేరు బిసిలు అని ఆయన స్పష్టం చేశారు. జిల్లాలో తెలుగుదేశం అభ్యర్థులందరిని గెలిపించుకుంటామని, అలాగే పొంగూరు నారాయణని, కోవూరులో దినేష్‌రెడ్డిని అఖండ మెజార్టీతో గెలిపించుకుంటామని అన్నారు. ఈకార్యక్రమంలో మండల పార్టీ అద్యక్షులు ఎం.వి శేషయ్య, తెలుగుదేశం బిసి నాయకులు బత్తల హరికృష్ణా, బండ్ల కొండయ్య, తాళ్ల నరసింహస్వామి, చిలకాబాలకుమార్, దశరద్‌కుమార్, నారాయణ, గుమ్మ సుధాకర్, కె.పెంచలయ్య, తెలుగుదేశం నాయకులు వింజం రామానాయుడు, దుగ్గిశెట్టి హరినాద్, కౌన్సిలర్ జూగుంట కళ్యాణ్, ఇమ్మడిశెట్టి గోవిందయ్య, మైనార్టీనాయకులు అహ్మద్‌భాషా, సర్దార్, షబ్బీర్, జాఫర్‌భాయి, కోవూరు నియోజకవర్గ క్రిష్టయన్ కమిటి అద్యక్షులు ఉసురుపాటి ప్రసాద్, మైనార్టీ నాయకులు షబ్బీర్, వింజం మహేష్‌నాయుడు, తెలుగుదేశం పార్టీనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నైపుణ్యంతో కూడిన విద్యను విద్యార్థులకు అందించాలి



**కావలి రూరల్, జనవరి 24 ప్రభాతవార్త** విద్యార్థులకు నైపుణ్యంతో కూడిన విద్యను అందించినప్పుడే విద్యార్థికి ఉద్యోగ సాధన సులభమవుతుందని బెంగుళూరుకు చెందిన ప్రముఖ ఐటి కంపెనీ ట్యాప్ అకాడమి హెచ్ఆర్ మేనేజర్ నవీన్ తెలిపారు. కావలి డిబిఎస్ ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం బెంగుళూరుకు చెందిన ఐటి కంపెనీ ట్యాప్ అకాడమి నిర్వహించిన మూడు రౌండ్ల పరీక్షలలో 50 మంది నాల్గవ సంవత్సరం విద్యార్థులు పాల్గొనగా వారిలో 30 మంది విద్యార్థులు ఎంపిక కావడం జరిగిందని అకాడమి హెచ్ఆర్ నవీన్ తెలిపారు. ఈ ఎంపికైన విద్యార్థులకు తగిన శిక్షణను అందించి మంచి వార్షిక వేతనంతో ఉత్తమ సాఫ్ట్‌వేర్‌లుగా తయారు చేయడం జరుగుతుందని తెలిపారు. అనంతరం కళాశాల కరస్పాండెంట్ దామిశెట్టి సుధీర్‌నాయుడు మాట్లాడుతూ విద్యతో పాటు ఉద్యోగ కల్పన కూడా డిబిఎస్‌కే సాధ్యమని తెలిపారు. ఈ ఉద్యోగ ఎంపికలో 30 మంది విద్యార్థులకు ఉద్యోగవకాశాలు రావడం ఎంతో సంతోషంగా వుందని తెలిపారు. తమ కళాశాలలో చదివిన ప్రతి విద్యార్థికి ఉద్యోగ కల్పనే లక్ష్యంగా కళాశాల పనిచేస్తుందని తెలిపారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని బంగారు భవిష్యత్‌ను ఏర్పాటు చేసుకోవాలని కోరారు. కళాశాల ప్రిన్సిపాల్ టి.వి.రావు మాట్లాడుతూ తమ కళాశాలకు మరిన్ని బహుళజాతి కంపెనీలను ఆహ్వానించి విద్యార్థులకు ఉద్యోగ కల్పన చేయడమే కళాశాల ధ్యేయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎవో జి.రమేష్‌బాబు, ప్లేస్‌మెంట్ ఆఫీసర్ జి.సురేష్‌కుమార్, ఇఇఇ హెచ్‌వోడి సుజల, డాక్టర్ శ్రీలత, ఎస్.వి.కిషోర్, అధ్యాపకులు పాల్గొన్నారు.

## వ్యవసాయ సలహాలు, సూచనలు పాటించాలి



**కోవూరు జనవరి 24 ప్రభాతవార్త** : ప్రస్తుతం ఈ సీజన్‌లో వ్యవసాయం సా గు చేస్తున్న రైతులు వ్యవసాయ శాఖ సలహాలు, సూచనలను పాటించాల్సిన అవసరం ఉందని సహాయ వ్యవసాయ సంచాలకులు సుజాత తెలిపారు. కోవూరులోని కొత్తూరు గ్రామంలో సాగు లో ఉ న్న వరి పొలాలను బుధవారం ఆమె నిశి తంగా పరిశీ లించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి రైతు తప్పనిసరిగా ఎరువుల యాజమాన్య పద్ధతులను పాటించాలన్నారు. విచక్షణా రహితంగా ఎరువులు వాడడం వలన తెగుళ్ల ఉధృతి ఎక్కువయ్యే అవకాశం ఉందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని సిఫార్సు చేసిన మోతాదులోనే రైతులు ఎరువులు వాడుకోవాలన్నారు. ప్రస్తుతం అన్ని ఆర్‌బీకేల్లో ఎరువులు సమృద్ధిగా ఉన్నాయని, ఈ విషయంలో రైతులు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. కొందరు రైతులు విచక్షణా రహితంగా క్రిమి సంహారక మందులు వాడడం వలన పంటకు మిత్ర పురుగులు అయిన సాలిపురుగులు నశించిపోతున్నాయని, దీనిని దృష్టిలో పెట్టుకుని క్రిమి సంహారక మందులను తగు మోతాదులో వాడుకోవాలని సూచించారు. ఈ పరిశీనలో ఆమె వెంట వ్యవసాయాధికారి ఇందిరావతి, వ్యవసాయ సహాయకులు మెహర్నిసా , రైతులు ఉన్నారు.

## అంగన్వాడీల పోరాట స్ఫూర్తి అభినందనీయం



**బిట్రగుంట, జనవరి 24 ప్రభాతవార్త** అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లు 42 రోజుల పాటు తమ న్యాయమైన డిమాండ్ల కోసం పోరాడి సాధించుకోవడం ఎంతైనా అభినందనీయమని బోగోలు మండల సిపియం కార్యదర్శి తుమ్మల వెంకయ్య, సిఐటియు మండల కార్యదర్శి సి.నరహరిలు తెలిపారు. బోగోలులో వారు బుధవారం మాట్లాడారు. 42 రోజుల పాటు మొక్కవోని పట్టుదలతో ఉద్యమాన్ని కొనసాగించి ప్రభుత్వ నిర్బంధాన్ని, బెదిరింపులను అంగన్వాడీలు ధైర్యంగా ఎదుర్కొన్నారని తెలిపారు. ఎస్మా చట్టానికి కూడా భయపడక ఉద్యమాన్ని కొనసాగించి ప్రభుత్వం నుంచి డిమాండ్లను నెరవేర్చుకోవడం ప్రశంసనీయమని తెలిపారు. ప్రభుత్వం దిగివచ్చి అంగన్వాడీల న్యాయమైన కోర్కెలు ఆమోదించి సమ్మెను విరమింపజేసినందుకు ప్రభుత్వానికి, మంత్రులకు, ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపారు. ప్రభుత్వం అంగీకరించిన అంశాల అమలుకు తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సిపియం, సిఐటియు నాయకులు పాల్గొన్నారు.

## క్రీడలకు పెద్దపీట వేసిన సియం జగన్మోహన్‌రెడ్డి



**కావలి, జనవరి 24 ప్రభాతవార్త** ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి క్రీడలకు పెద్దపీట వేశారని కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి తెలిపారు. కావలి జెడ్పీ క్రీడా మైదానంలో బుధవారం 'ఆడుదాం ఆంధ్ర' ఫైనల్ పోటీలు జరిగాయి. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడారు. గ్రామీణ క్రీడాకారుల్ని రాష్ట్ర స్థాయి క్రీడాకారులుగా తీర్చిదిద్దాలన్న సంకల్పంతో జగనన్న ఆడుదాం ఆంధ్ర పోటీలను నిర్వహించారన్నారు. చదువుతో పాటు క్రీడలలో కూడా మంచి ప్రాధాన్యతను సాధించాలన్నారు. క్రీడలు దేహదారుద్యానికి, మానసిక ఉల్లాసానికి ఎంతగానో దోహదపడతాయన్నారు. కావలి ఆర్డీవో శీనానాయక్, డిఎస్పీ వెంకట రమణ, మున్సిపల్ కమిష నర్ శ్రావణ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు. ఎమ్మెల్యేను క్రీడాకారులు చుట్టుముట్టి ఆనందాన్ని వ్యక్తం చేశారు.

## ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి, పరిశీలకులు ప్రసాద్‌లను సత్కరించిన అమరా బ్రదర్స్



**కావలి, జనవరి 24 ప్రభాతవార్త** కావలి శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి, వైశ్య కార్పొరేషన్ ఛైర్మన్, వాణిజ్య విభాగం రాష్ట్ర అధ్యక్షులు, వైసిపి కావలి నియోజకవర్గ పరిశీలకులు కుప్పం ప్రసాద్‌లు బుధవారం కావలి అన్నపూర్ణ మార్కెట్‌లోని అమరా బ్రదర్స్ వస్త్ర షాపుకు వెళ్లారు. ఈ సందర్భంగా అమరా సోదరులు సుబ్బారావు, వేదగిరి సుబ్బరాయుడు గుప్తాలు వారిని దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నేతలు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో నియోజకవర్గ సత్తా చాటాలి



**వింజమూరు, జనవరి 24, ప్రభాతవార్త** : రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆడుదాం ఆంధ్రా పోటీలలో మండల స్థాయి నుండి నియోజకవర్గ స్థాయి పోటీలలో క్రీడాకారులు సత్తా చాటి రాష్ట్ర స్థాయిల్లో నిర్వహించే క్రీడా పోటీలలో నియోజకవర్గ క్రీడాకారుల సత్తా చాటాలనీ ఉదయగిరి నియోజకవర్గ వైకాపా సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం వింజమూరు బాలుర ఉన్నత పాఠశాలల్లో ఆడుదాం ఆంధ్రా నియోజకవర్గ ఆటలు పోటీలు ప్రారంభించేందుకు ముఖ్య అధిధులు గా మేకపాటి రాజగోపాల్ రెడ్డి ,జెడ్పి సిఈఓ చిరంజీవి లు హాజరై పోటీలను ప్రారంభించారు. మొదటి రోజు వాలీబాల్, క్రికెట్ పోటీలు నిర్వహించారు. వాలీబాల్ లోబాలికలు ల్లో మొదటి బహుమతి వింజమూరు, రెండవ బహుమతి కొండాపురం, మూడవ బహుమతి కలిగిరి లు గెలుచుకున్నాయి. వాలీబాల్ బాలుర పోటీల్లో మొదటి బహుమతి సీతారామాపురం, రెండవ బహుమతి కలిగిరి, మూడవ బహుమతి జలదంకి టీంలు విజేతలుగా నిలిచారనీ పిడి ఎన్ ప్రభాకర్ తెలిపారు. ఈ కార్యక్రమములో వైకాపా యువజన నాయకులు మేకపాటి అభినవ్ రెడ్డి , జెడ్పిటిసి సభ్యులు గణపం బాలకృష్ణారెడ్డి, మండల కన్వీనర్ రేవునూరి శ్రీనివాసులు రెడ్డి, సర్పంచ్ నల్లగొండ్ల సృజన, దుత్తలూరు జెడ్పిటిసీ సభ్యురాలు లెక్కల లక్ష్మికాంతమ్మ, జిల్లా సహాకార బ్యాంకు డైరెక్టర్ మద్దూరు లక్ష్మిప్రసాద్‌రెడ్డి, సొసైటి చైర్మన్ మలిరెడ్డి విజయ్‌కుమార్‌రెడ్డి, యువనాయకులు గణపం రమేష్‌రెడ్డి, నాయకులు మద్దూరి చంద్రశేఖర్‌రెడ్డి, ఆనంగి రాజేష్, ఎంపిడిఓ రాజేష్‌బాబు, ఉదయగిరి ఎంపిడిఓ ఈశ్వరమ్మ ,వరికుంటపాడు ఎంపిడిఓ చేవూరి.శ్రీదేవి, దుత్తలూరు ఎంపిడిఓ సాయిప్రసాద్, కొండాపురం ఎం పిడిఓ శేషసా యి ,ప్రధానోపాధ్యాయులు మాలకొండయ్య, పిడి అంజయ్య, జమీర్, తిరుపాల్ రెడ్డి, శ్రీనుబాబు, పిఈటిలు వెలుగోటి కృష్ణ, సుమలత, మాచర్ల తదితరులు పాల్గొన్నారు.

## మేకపాటి డిగ్రీ కళాశాలలో సెమినార్




**ఉదయగిరి, జనవరి24, ప్రభాతవార్త** మండలంలోని శ్రీ మేకపాటి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నేషనల్ సెమినార్‌ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జంతుశాస్త్ర విభాగ ఆధ్వర్యంలో బయో టెక్నాలనీ ఇన్ హెల్త్‌కేర్ అండ్ అగ్రికల్చర్ ఇన్‌స్పైట్ అండ్ ఇన్నోవేషన్ అనే అంశాలపై జాతీయస్థాయి సెమినార్ జరిగిందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి.సుబ్బలక్ష్మమ్మ తెలియజేశారు. డాక్టర్ టి.గోపాలకృష్ణ శ్రీ మేకపాటి గౌతమ్‌రెడ్డి అగ్రికల్చర్ కాలేజ్ అసోసియేట్ డీన్ ముఖ్యఅతిధులుగా హాజరుకాగా డాక్టర్ వి.కృష్ణకుమార్, విశ్రాంత ఆచార్యులు గౌరవ అతిధిగా హాజరైయ్యారు. డాక్టర్ అనిల్‌కుమార్, డాక్టర్ సాయినాథ్, విక్రమసింహపురి యూనివర్సిటి నుండి ముఖ్య వక్తలుగా పాల్గొని బయోటెక్నాలజీ నుండి మానవ ఆహారానికి, వ్యవసాయానికి చేస్తున్న సేవలను అందులో వస్తున్న నూతన మార్పులను వారి వారి ప్రజంటేషన్ల ద్వారా వివరించారు. పలు కళాశాలల నుండి ఈ కార్యక్రమానికి హాజరైన తదితరులు పోస్టర్ ప్రజంటేషన్లు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజింగ్ కార్యదర్శులు డాక్టర్ నాగేంద్ర ప్రసాద్, డాక్టర్ చక్రపాణి, వైస్‌ప్రిన్సిపల్ ఎ.నరసిం హులు ,ఐక్యూఏసి కోఆర్డినేటర్ విక్రమ్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అంగన్వాడీలపై ఉక్కుపాదం మోపిన క్రూరుడు జగన్




**నెల్లూరు జనవరి 24, ప్రభాతవార్త-వైద్యం** పాదయాత్రలో అక్కచెల్లెమ్మలంటూ అంగన్వాడీలకి ఇచ్చిన హామీల ను తుంగలో తొక్కి, అధికారంలోకి వచ్చిన తరువాత వారిపై ఉక్కుపాదం మోపిన క్రూరుడు జగన్ అని తెలుగుదేశం పార్టీ పార్లమెంటు మహిళా అధ్యక్షురాలు పనబాక భూలక్ష్మి, నగర నియోజకవర్గ అధ్యక్షురాలు కప్పిర రేవతిలు మండిపడ్డారు. బుధవారం నగరంలోని రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో భూలక్ష్మి, రేవతిలు విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడీలు వేతనాలు పెంచమని రోడ్డెక్కితే పోలీసుచేత కొట్టించి, నేడు ఆసరా కింద మహిళలను ఉద్ధరిస్తాననడం సిగ్గుచేటన్నారు. టీడీపీ ప్రభుత్వ హయాంలో ఎన్నికలకు మునుపు ఇచ్చిన రుణమాఫీని పక్కా అమలుచేసిన ఘనుడు చంద్ర బాబన్నారు. రాష్ట్రంలో మహిళలు సాగిస్తున్న ప్రతి పథకానికి టీడీపీ వేసిన పునాదులే కారణమన్నారు. సీఎం ఇంటి సమీపంలో యువతిపై అత్యాచారం జరిగితే, ఆయువతికి న్యాయం చేయలేని వ్యక్తి ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉండడం మనం చేసుకున్న దౌర్భాగ్యమని వారు విమర్శించారు. ఈ సమావేశంలో కొండూరు వనజారెడ్డి, మొగల్‌గౌసియా, వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## నగరాన్ని ఒకటోస్థానంలోకి తీసుకొస్తాడు



**నెల్లూరు జనవరి 24, ప్రభాతవార్త-వైద్యం** రాష్ట్రంలోనే నెల్లూరు నగరాన్ని అభివృద్ధిలో ఒకటోస్థానంలో నారాయణ నిలుపుతాడని తెలుగుదేశం పార్టీ మాజీమంత్రి పొంగూరు నారాయణ కూమార్తె పొంగూరు సిం ధూర హామీఇచ్చారు. బుధవారం నగరంలోని 46వ డివిజనులో బాబుష్యూరిటీ-భవిష్యత్తుగ్యారెంటీ కార్యక్ర మంలో సింధూర పాల్గొన్నారు. ఆడివిజనులోని పలుప్రాంతాల్లో నాయకులు, కార్యకర్తలతో టీడీపీ మేనిఫె స్టోలో ఉన్న పథకాల గురించి ప్రచాంర చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రచారం నిర్వహిస్తున్న సమయంలో స్థానికులు ఎట్టిపరిస్థితుల్లో ఈసారి నారాయణ సార్‌కే ఓటువేసి గెలిపిస్తామని చెప్పడం తనకు ఎంతో సంతోషాన్నిస్తోందన్నారు. గతంలో వైసీపీని గెలిపించి తప్పుచేశామని ప్రజలే అంటున్నారని ఆమె తెలి పారు. ఏదిఏమైనా నారాయణని గెలిపించుకుని తీరుతామని చెపుతున్నారన్నారు. గతంలో నగరాభివృద్ధి కోసం కోట్లాది రూపాయలను వెచ్చించాడని, ఈ ప్రభుత్వం వచ్చిన మిగిలిపోయిన 10శాతం పనులను పూర్తి చేయలేకపోయిందన్నారు. టీడీపీ అధికారంలోకి రావడంతోనే అగిపోయిన పనులను నారాయణ పూర్తి చేశా డని ఆమె హామీ ఇచ్చింది. ఈ కార్యక్రమంలో కోకు మహేంద్రరెడ్డి అలియాస్ చిన్నబ్బయ్య, మణికుమార్‌రెడ్డి, దాసయ్య, జ్యోతి, బూత్ కన్వీనర్ దిలీప్, వెంకటేష్, బిఎల్ఏ రంగనాధం, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్ షర్మిల యాత్రను జయప్రదం చేయండి



**నెల్లూరు రూరల్, జనవరి 24, ప్రభాతవార్త** ంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలుగా పగ్గాలు చేప ట్టిన తర్వాత మొదటి సారిగా ఈనెల 27వ తేదీన నెల్లూరు జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయానికి వస్తున్న సందర్భంగా జిల్లా పార్టీ అధ్యక్షులు, చేవూరు దేవ్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో సీనియర్ నాయకులు, నియో జకవర్గ ఇన్‌ఛార్జీలు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, మండల అధ్యక్షులు, సమన్వయ కమిటీ సభ్యులు, కార్యకర్తలు సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ దివంగత నేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి బిడ్డ, రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షురాలుగా జిల్లాకి తొలిసారిగా వస్తున్న సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, అభిమానులు, రాజశేఖర్‌రెడ్డి అభిమానులు పెద్దఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలంటూ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి లేళ్ళపల్లి సురేష్ బాబు, కిసాన్ సెల్ అధ్యక్షులు ఏటూరి శ్రీనివాసులురెడ్డి, నగర అధ్యక్షులు షేక్ ఫయాజ్, డీసీసీ ఉపాధ్య క్షులు తలారి బాలసుధాకర్, నియోజకవర్గ ఇన్‌ఛార్జీలు చింతాల వెంకటరావు, దుద్దుకూరు రమేష్‌నాయుడు, అన్ని అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సచివాలయ భవనాన్ని పరిశీలించిన పంచాయతీ రాజ్ చీఫ్ ఇంజనీర్



కోవూరు జనవరి 24 ప్రభాతవార్త : కోవూరు మండలం గుమ్మలదిబ్బ గ్రామంలో నిర్మాణం చేపట్టిన గ్రామ సచివాలయ భవనాన్ని బుధవారం విజయవాడ నుంచి వచ్చిన పంచాయతీ రాజ్ చీఫ్ ఇంజనీర్ కృష్ణారెడ్డి నిశితంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన నిర్మాణంలో చేపట్టిన పలు అంశాలను ఏఈని అడిగి తెలుసుకున్నారు. ఈ భవనాన్ని ప్రభుత్వం నిర్దేశించిన నియమ నిబంధనలకు లోబడి ఆకర్షనీయంగా తీర్చిది ద్దడం పట్ల వారిని ప్రత్యేకంగా అభినందించారు. పంచాయతీరాజ్ ఈఈ సుబ్బరాజు, డీఈలు గౌతమ్, చంద్రశేఖర్, శ్రీనివాసులు, మోహన్‌రావు, ఏఈ పరమేశ్వరలింగం, సచివాలయ ఉద్యోగులు ఉన్నారు.

## ఓటర్ల లిస్ట్‌లను నిశితంగా పరిశీలించుకోవాలి



**కోవూరు జనవరి 24 ప్రభాతవార్త :** కోవూరు నియోజకవర్గానికి సంబంధించిన నూతన ఓటర్ల జాబితాను మంగళవారం పబ్లిష్ చేయడం జరిగిందని అందులో ఏమైనా తప్పుఒప్పులు ఉంటే వెంటనే పరిశీలించుకుని సమాచారాన్ని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని కోవూరు ఎన్నికల అధికార, నుడా వైస్ చైర్మన్ బాపిరెడ్డి అన్నారు. కోవూరులోని తహసీల్దార్ కార్యాలయంలో బుధవారం రాజకీయ పార్టీ ప్రతినిధులతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పారదర్శకంగా తుది ఓటర్ల జాబితాను రూపొందించడం జరిగిందన్నారు. ప్రస్తుతం 18 సంవత్సరాలు నిండి ఓటు నమోదు చేసుకోని వారు ఓటు నమోదు చేసుకోవచ్చన్నారు. ఓటు నమోదు అనేది నిరంతర ప్రక్రియ అని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ జాబితాలో ఏమైనా తప్పుఒప్పులు ఉంటే సంబంధిత తహసీల్దార్ దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో కోవూరు ఇన్‌చార్జి తహసీల్దార్ సుబ్బయ్య, బీజేపీ , టీడీపీ సీపీఎం పార్టీలకు చెందిన ప్రతినిధులు ఉన్నారు.

## జనసేనలో చేరిన ప్రముఖ నృత్యదర్శకులు జానీ మాస్టర్

### -కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానించిన జనసేనాని పవన్‌కళ్యాణ్



**నెలూ ్లరు, జనవరి24 ప్రభాతవార్త-విద్య** జాతీయస్థాయిలో గుర్తింపును సొంతం చేసుకున్న ప్రముఖ సినీ నృత్యదర్శకులు జానీ మాస్టర్ బుధవారం జనసేన పార్టీలో చేరారు. వీరికి ఆపార్టీ అధినేత పవన్‌కళ్యాణ్ పార్టీ కండువా కప్పి పార్టీలోనికి సాదర స్వాగతం పలికారు. మంగళగిరిలోని పార్టీ ప్రధాన కార్యాలయంలో జనసేనలో చేరిన అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. తాను బ్రతికి ఉన్నంత వరకు జనసేన పార్టీలోనే కొనసాగనున్నానని స్పష్టంచేవారు. కామన్‌మెన్ ప్రొటెక్షన్ ఫోర్స్ నుండి పవన్ కళ్యాణ్‌తో తమ ప్రయాణం మొదలైందని, నేడు అధికారికంగా పార్టీలోకి రావటం జరిగిందన్నారు. పార్టీ ఆశయాలు ప్రజల్లోకి తీసుకువెళ్లుతు అదినేత గెలుపుకోసం పాటుపడతామన్నారు. రానున్న ఎన్నికలు రాష్ట్రా భివృద్ధికి ఎంతో కీలకమని, ప్రజలు వారి బాధ్యతను గుర్తెరిగి ఓటు హక్కును వినియోగించుకుకోవాలని కోరారు. ప్రజా సంక్షేమం కోసం విలాసవంతమైన జీవితాన్ని వదిలి నిస్వార్థంగా ప్రజాక్షేత్రంలోకి తమ అధినేత వచ్చాని గుర్తుచేశారు. రానున్న ఎన్నికల్లో జనసేన,తెలుగుదేశం పార్టీల ఉమ్మడి అభ్యర్థుల గెలుపుకోసం ప్రచారం సైతం చేయనున్నామని, గెలుపేలక్ష్యంగా విధులు నిర్వహించనున్నామన్నారు. అనంతరం జనసేన అధినేతను ఆయన శాలువాలు కప్పి పుష్పగుచ్చాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గనుకుల కిషోర్, కార్యదర్శి ప్రశాంత్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## బంకు తాళాలు పగులగొట్టి వస్తువులు చోరీ



**కావలి, జనవరి 24 ప్రభాతవార్త** కావలి టు టౌన్ పోలీస్ స్టేషన్ పక్కన వున్న ఐతా పద్మ బంకు తా ళాలు గుర్తు తెలియని దుండగులు పగులగొట్టారు. ఈ బంకులో వున్న 15 వేల రూపాయలు విలువ చేసే సిగిరెట్లు, కూల్‌డ్రింక్స్, నగదు దుండగులు అపహరించారు. ఈ బంకులో గతంలో రెండు, మూ డు సార్లు కూడా దుండగులు చోరీలు చేశారు. చిన్న పాటి వ్యాపారం చేసుకుంటున్న నిర్వాహకురాలు ఐ దా పద్మ దొంగల తాకిడికి తట్టుకోలేక తల్లడిల్లిపో తుంది. కావలి టు టౌన్ పోలీస్ స్టేషన్ పక్కనే వున్నఈబంకులో తరచుగా చోరీలు జరగడం చర్చ నీయాంశమైంది.

## అసత్య ప్రచారాలను కాదు.. అభివృద్ధి చూడండి



**నెల్లూరు రూరల్, జనవరి 24, ప్రభాతవార్త** నెల్లూరు రూరల్ నియోజకవర్గం 12వ డివిజన్ వాగులేటిపాడు గ్రామం ఎస్సీ కాలనీలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు నెల్లూరు పార్లమెంటు సభ్యులు ఆదాల ప్రభాకర్‌రెడ్డి బుధవారం చేశారు. నగర మేయర్ పోట్లూరు స్రవంతి జయవర్ధన్ ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆదాల ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ అసత్య ప్రచారాలను నమ్మకుండా అభివృద్ధిని చూడాలని, రాజకీయ లబ్ది కోసం మాపై బురద చల్లుతున్నారని వాటిని ఎవరు నమ్మవద్దని రాబోయే ఐదేళ్లలో నెల్లూరు రూరల్‌కు రూ.1000 కోట్లు అభివృద్ధి ప్రణాళిక ఏర్పాటు చేసినట్లు మరోఐదేళ్ల జగన్‌మోహన్‌రెడ్డి ప్రభు త్వానికి అండగా ఉంటాలంటూ ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ డీసీసీబీ చైర్మన్ ఆనంద్ విజయ్ కుమార్‌రెడ్డి, ఏఎంసీ చైర్మన్ పెర్నేటి కోటేశ్వర్‌రెడ్డి, రాష్ట్ర వైఎస్సార్‌సీపీ బీసీ విభాగం జాయింట్ సెక్రటరీ హరిబాబు యాదవ్, విజయడైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, ఎంపీపీ బూడిద విజయ్‌కు మార్, 32వ డివిజన్ కార్పొరేటర్ తాళ్లూరు అవినాష్, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహిళలు ఆర్ధికంగా అభివృద్ధి చెందాలి



**చేజర్ల జనవరి 24 ప్రభాతవార్త** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మహిళలు ఆర్ధికంగా అభి వృద్ధి చెందాలని ఎన్నో సంక్షేమపథకాలు అమలు చేస్తున్నారని ,మహిళలు అభివృద్ధి చెందితే రాష్ట్రం అభి వృద్ధి చెందుతుందని ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి పేర్కున్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రమైన చేజర్లలలో వైఎస్ఆర్ ఆసరా నాలుగో విడత పంపీణి కార్యక్రమంలో బుధవారం ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కాగా తొలుత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి ప్రజాప్రతినిదులు నాయకులు మహిళలతో కలిసి పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతు రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పేదలకు ఇచ్చిన మాట ప్రకారం సంక్షేమపథకాలు అమలు చేస్తున్నారని అలాగే వైఎస్ఆర్ ఆసరా కింద మహిళలకు రాష్ట్ర వ్యాప్తంగా 25 వేల కోట్ల రూపాయాలను అందించనున్నట్లు తెలియజేశారు. అదే విధంగా ఆత్మకూరు నియోజకవర్గంలో మహిళలకు 115 కోట్ల రూపాయాలను వైఎస్ఆర్ ఆసరా కింద మహిళలు ఆర్ధికంగా అభివృద్ధి చెందేందుకు పంపీణి చేస్తున్నామని అన్నారు. మరోసారి రాబోయే ఎన్నికలలో జగన్‌మో హన్‌రెడ్డికి మరో అవకాశం ఇవ్వాలని ఆయన విజ్ఞప్తి చేశారు. దానికి ముందు వైఎస్ఆర్ యువజన విభాగం ఆద్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. తిమ్మాయిపాళెం గ్రామం నుండి చేజర్ల వరకు బైక్ ర్యాలీ నిర్వహిం చారు. ఈ బైక్ ర్యాలీలలో విక్రమ్‌రెడ్డి స్వయంగా బైక్ నడిపి యువతను ఉత్సాహ పరిచారు. అలాగే కోటి తీర్థం కార్యక్రమంలో పలు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో వైఎస్ఆర్‌సిపి పారీ నాయకులు జడ్‌పిటిసి సభ్యులు పీర్ల పార్ధసారది, ఎంపిపి తోమాటి విజయ్‌బాస్కర్‌రెడ్డి, సొసైటీ అధ్యక్షులు బోదళ్ల వీరరాఘవరెడ్డి, మాజీ ఎంపిపి అన్నలూరు శ్రీనివాసులునాయుడు, గోతం వెంకటసుబ్బయ్య, కొమ్మి సిద్దల నాయుడు, ఎపిఎం సుజినా, మండల అధికారులు,ప్రజాప్రతినిదులు, వైసిపినాయకులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌తో లైన్‌మెన్ మృతి




**సైదాపురం, జనవరి 24, ప్రభాతవార్త** మండలంలోని వేములచేడు గ్రామ పొలాల్లో ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌తో లైన్‌మెన్ చెంజి శ్రీనివాసులు(42) మృతి చెందిన ఘటన చోటు చేసుకుంది. ఎస్సై చల్లా వాసు వివరాల మేరకు.. సైదాపురంకు చెందిన లైన్‌మెన్ వేములపాడు పొలాల్లో రైతు మోటార్లకు విద్యుత్ కనెక్షన్ ఇచ్చి ట్రాన్స్‌ఫార్మర్ వద్ద ప్రమాదవశాత్తు విద్యుత్ తీగలు తగిలి మృతి చెందాడు. దీంతో కేసు నమో దు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గూడూరు ఏరియా ఆసుపత్రికి తరలించడం జరిగిందన్నారు. నిత్యం అందరిని ఆప్యాయంగా పలకరిస్తూ సౌమ్యుడిగా ఉంటున్న శ్రీనివాసులు మృతితో విద్యుత్ శాఖాధికారులు, సిబ్బంది, రైతులు, చిన్ననాటి స్నేహితులు కన్నీరు పెట్టుకున్నారు.

## ఘనంగా జాతీయ బాలికల దినోత్సవ వేడుకలు



**నెల్లూరు, జనవరి 24 ప్రభాతవార్త-విద్య** నగరంలోని స్థానిక పొదలకూరు రోడ్డులోని జిల్లా పరిషత్ ఉన్నత బాలికల పాఠశాలలో గురువారం జాతీయ బాలికల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో జిల్లా డిఎల్ఎస్ఏ జడ్జ్ కే.వాణి పాల్గొని మాట్లాడారు. బాలికల దినోత్సవ విశిష్టతను వివరించారు. విద్యార్థులు అందరూ కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని సూచించారు. సమాజంలో బాలికలు ఎదుర్కొనే లింగ వివక్షత,బాల్య వివాహాలు, బాలికలపై జరిగే ఆఘాయిత్యాలు తదితర వాటిని ధైర్యంగా ఎదుర్కొని విజయపథంలో ముందుకుసాగాలని ఆకాంక్షించారు. ప్రాజెక్టు డైరెక్టర్ హేన్ సుజున మాట్లాడుతు బాలలు బలవంతకమైన ఆహారాన్ని తీసుకుని ఆరోగ్యంగా ఉండాలన్నారు. పిల్లలు ఆరోగ్యంగా ఉంటేనే ఆరోగ్యవంతమైన సమాజం స్థాపన సాధ్యమౌతుందన్నారు. పెద్దలను , తల్లిదండ్రులను గౌరవించాలని కోరా రు. అనంతరం విద్యార్థినిలకు క్రీడలు, చిత్రలేఖనం, పాటలు, ఎస్ఏ రైటింగ్ తదితర వాటిలో పోటీలు నిర్వ హించిన ఉత్తమ ప్రతిభ కనపరిచిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ జిల్లా వైద్యశాఖ అధికారిణి ఎస్‌కె. సలాం, డిసిఎల్ వెంకటేశ్వరరావు, టి.మాధవి, టి.మమత ,బి.శ్రీనివాసరావు, ప్రధానోపాధ్యాయురాలు జ్యోతిర్మయి, ఎం.అన్నపూర్ణ, రామారావు, కనకరత్నం, బి.సురేష్, నరసింహరావు, తదితరులు పాల్గొన్నారు.

## మృతి చెందిన కానిస్టేబుల్ కుటుంబానికి ఆర్ధిక సాయం



**నెల్లూరు క్రైమ్, జనవరి 24 , ప్రభాతవార్త** ఇటీవల అకాల మరణం చెందిన సహచర కానిస్టేబుల్ ఎం.రవి కుటుంబానికి 2009 బ్యాచ్ తోటి పోలీసులు, సహోద్యోగులు స్పందించి జిల్లా ఎస్పీ తిరుమలేశ్వర్‌రెడ్డి చేతుల మీదుగా బుధవారం ఆర్థిక సహాయం అందజేశారు. సంతపేట పోలీసు స్టేషన్ నందు విధులు నిర్వ హిస్తూ అకాల మరణం చెందిన పీసీ-2639 ఎం.రవి భార్యశిరీషకు ఎస్పీ చేతుల మీదుగా రూ. 2,01,000 ల ఫిక్స్‌డ్ డిపాజిట్ బాండులను అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ అకాల మర నం చెందిన తమ సహోద్యోగి కుటుంబానికి సహాయం అందించాలనే సహోద్యోగులు సంకల్పం, వారి సేవా దృక్పథం ఎంతో గొప్పదని అభినందించారు. అదే విధంగా కానిస్టేబుల్ రవి కుటుంబానికి పోలీసు శాఖ ఎల్లప్పుడూ తోడుగా అండగా ఉంటుందని వారికి శాఖాపరంగా రావాల్సిన అన్ని బెనిఫిట్లను అందిస్తామని హామీ ఇచ్చా రు. ఈ కార్యక్రమంలో అడిషనల్‌ఎస్పీ(అడ్మిన్) 2009 బ్యాచ్ పోలీసులు, రవికుటుంబసభ్యులు పాల్గొన్నారు.

## గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహిస్తున్న జగనన్న చైర్‌పర్సన్ మోర్ల సుప్రజ



**బుచ్చి జనవరి 24 ప్రభాతవార్త** ఆడుదాం ఆంధ్రా ద్వారా గ్రామీణ ప్రాంతంలో ఉన్న క్రీడాకారులను ప్రోత్స హిస్తున్న ఆదర్శ ముఖ్యమంత్రి మన జగనన్న అని బుచ్చిరెడ్డిపాళెం నగర పాలక చైర్‌పర్సన్ మోర్ల సుప్రజ తెలిపారు. డిఎల్ఎన్ఆర్ స్కూల్ ప్రాంగణంలో జరిగిన ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో ఆమె మాట్లాడుతు మన రాష్ట్రాన్ని క్రీడాంధ్రప్రదేశ్‌గా చేయాలన్నదే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని అన్నారు. మన కోవూరు శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి క్రీడాకారులను ప్రోత్సహిస్తు ముందుకు నడిపి స్తున్నారని అన్నారు. ఈకార్యక్రమంలో డిఆర్‌డిఏ సాంబశివారెడ్డి, జొన్నవాడ దేవస్థానం చైర్మన్ పుట్టా సుబ్ర మణ్యంనాయుడు, ఎంపిడిఒ నరసింహరావు, ఎంపిపి శ్రీనివాసులు, కౌన్సిలర్లు షేక్ షకిలాబేగం, బిట్రగుంట ప్రమీలమ్మ, శివకుమార్‌రెడ్డి,పుట్టా లక్ష్మీకాంతమ్మ, కంటా అనంతమ్మ, రాచూరు సత్యనారాయణ, బుచ్చి రూ రల్ మండల అద్యక్షులు చెర్లో సతీష్‌రెడ్డి,భీమతాటి రమణయ్య, డాక్టర్ అల్లాబక్ష, వైఎస్ఆర్‌సిపినాయకులు, కార్యకర్తలు,క్రీడాకారులు పాల్గొన్నారు.

## తహశీల్దార్ సస్పెన్షన్

**వరికుంటపాడు,జనవరి 24,ప్రభాతవార్త** : వరికుంటపాడు మండల తహశీల్దార్ ను బుధవారం జిల్లా జాయింట్ కలెక్టర్ సస్పెండ్ చేస్తూ ఉత్వర్వులు జారీ చేశారు. మండల ఇన్‌చార్జీ తహశీల్దార్ గా వ్యవహరిస్తున్న మల్లికార్జున ను విధుల్లో అలసత్వం ప్రదర్శిస్తున్నారనే కారణంతో జిల్లా జాయింట్ కలెక్టర్ సస్పెండ్ చేసినట్లు ఉత్వీర్వుల్లో పోందుపరిచారు. ఈ విషయం మండలంలో పెను సంచలనంగా మారింది. ఈ సస్పెన్స్‌న్ వెనుక అధికార పార్టీ నేతల హస్తం ఉన్నట్లు మండలంలో బహిరంగ విమర్శలు వినిపిస్తున్నాయి. అసైన్‌మెంట్ కమిటీ కి అధికార పార్టీ నేతలు తయారు చేసిన జాబితాను ఉన్నతాధికారులు పంపక పోవడం వలనే ఆ పార్టీ నేతలు ఉన్నతాధికారులకు పలు మార్లు ఫిర్యాదు చేసి ఉన్నారనీ,బుధవారం మరోమారు జిల్లా జాయింట్ కలెక్టర్ కు ఫిర్యాదు చేయగా సస్పెండ్ చేసినట్లు తహశీల్దార్ కార్యాలయం వద్ద ప్రజలు చర్చించుకుంటున్నారు. వరికుంటపాడు మండల తహశీల్దార్ గా కొండాపురం మండల తహశీల్దార్ శ్రీనివాసులను ఇన్‌చార్జ్‌గా నియమిస్తూ జిల్లా జాయింట్ కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు.

## బస్సు మోటార్ సైకిల్ ఢీ : యువకుడు మృతి

**కోవూరు జనవరి 24 ప్రభాతవార్త** కోవూరు మండలం పడుగుపాడు పం చాయితీ నేతాజి నగర్ కాలనీ సమీపంలో ప్రధాన రహదారిపై మంగళవారం రాత్రి మోటార్ సైకిల్ ,బస్సు ఢీకున్న సంఘటనలో నేతాజి నగర్ ప్రాంతానికి చెందిన వాసిలి మురళీకృష్ణా (31) అనే ప్రవేటు ఉద్యోగి తీవ్ర గాయాలపాలై ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతు మృతి చెందాడు. ఈమేరకు మృతదేహాన్ని పోస్టుమాస్టరంకి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వీరెంద్రగౌడ్ తెలిపారు. ప్రమాదానికి కారణమైన బస్సును స్టేషన్‌కి తరలించారు.

## కంటైనర్ టెర్మినల్‌ని కాపాడండి




**నెల్లూరు జనవరి 24, ప్రభాతవార్త-వైద్యం** కృష్ణపట్నంపోర్టు కార్గో కంటైనర్ టెర్మినల్‌ని కాపాడామని తెలుగుదేశం పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, మాజీమంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డికి పోర్టులో పనిచే స్తున్న ఉద్యోగులు అల్లీపురంలోని సోమిరెడ్డి నివాసంలో ఆయనను కలిసి బుధవారం వినతిపత్రాన్ని అందచే శారు. ఈ సందర్భంగా వారు కార్గో కంటైనర్ టెర్మినల్ కృష్ణపట్నంపోర్టు నుండి అదాని కంపెనీ చెన్నైకి తరలి పోతుందని, దానిని ఎలాగైనా ఆపాలని ఆయనని కోరారు. అది చెన్నైకి తరలిపోతే ప్రత్యక్షంగా, పరో క్షంగా వేలాదిమంది జీవనోపాధి కోల్పోతామని ఆవేదన వ్యక్తంచేశారు. సానుకూలంగా స్పందించిన సోమిరెడ్డి అన్ని పార్టీల నేతలతో కలిసి తరలిపుని అడ్డుకునేందుకు నావంతు కృషి చేస్తానని ఆయన వారికి హామీఇచ్చాడు.